# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 28, డిసెంబర్ 2025 | 16 పేజీలు




**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ధనాన్ని మొత్తం ఢిల్లీకి తీసుకెల్లి అప్పులు మాత్రం తెలంగాణపై మోపుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంనరతి, ఎమ్మెల్యే కె.తారకరామారావు అన్నారు. శనివారం మహబూబాబాద్‌లోని పిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పార్టీ అధ్యక్షురాలు కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై బిఆర్ఎస్‌పార్టీ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు.



2 లో..

- అరచేతిలో వైకుంఠం చూపెట్టిన కాంగ్రెస్‌పార్టీ
- మానుకోటలో గులాబిమయం
- కేటీఆర్ రాకతో పార్టీ నేతల్లో జోష్
- బిఆర్ఎస్ సర్పంచ్‌లకు సన్మానం
- బిఆర్ఎస్ మాజీ మంత్రి కె.తారకరామారావు

## కేసీఆర్ బయటకు రాగానే..
# కాంగ్రెస్ నేతల్లో వణుకు

### ధనం మొత్తం ఢిల్లీకి.. అప్పులు మొత్తం తెలంగాణకు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచకపడ్డారు. తాను మాట్లాడినట్లు నేను మాట్లాడలేనని సంస్కారం అడ్డోస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన నాయకుడు, రాష్ట్రానికి ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నీకు ఒక్క



2 లో..

## గ్రామాలు, పట్టణాల అభివృద్ధే..
# ప్రభుత్వ లక్ష్యం

- -కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు
- -రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి
- -పొంగులేటి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** గ్రామాలు, పట్టణాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపి పొరిక బలరాంనాయక్, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ లతో కలసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నూకల రాంచంద్రారెడ్డి స్మారక కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం



2 లో..

# క్యూ లైన్ నిర్మాణంలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** మేడారం మహా జాతర ప్రారంభానికి నేటికి సరిగ్గా 30 రోజులు సమయం ఉంది. ఈ క్రమంలో జాతర పనుల పూర్తి పై జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమావేశం నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోసమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరకు ముందస్తు మొక్కలు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, క్యూ లైన్ నిర్మాణాలలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర

# వర్కింగ్ డే అయితేనేం..

- క్రిస్మస్ సెలవుల నుంచి తెరుకోని అధికారులు, సిబ్బంది
- శనివారం విధులకు డుమ్మా కొట్టిన వైనం
- వెలవెలబోయిన సమీకృత కలెక్టరేట్

**జయశంకర్ భూపాలపల్లి. ప్రభాతవార్త, డిసెంబరు 27ః**



2లో...

## కేసీఆర్ బయటకు రాగానే కాంగ్రెస్ నేతల్లో వణుకు

**(మొదటి పేజీ తరువాయి..)**

భాష వస్తే నేను మూడు భాషల్లో తిట్టగలనని నాకు మా తల్లిదండ్రులు సంస్కారాన్ని నేర్పించారన్నారు. రేవంత్ తాను ముఖ్యమంత్రి అని మరిచిపోయారని తన భాషను మార్చుకోవాలని హితవుపలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు దుర్భరంగా తయారైయ్యాయని, పంచాయతీ ట్రాక్టర్‌లో పెట్రోలు పోయడానికి కూడా గతిలేదని గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ సర్పంచ్‌ల కంటే బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని అన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపాలిటి ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ తడాకా చూపించాలని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అనేక స్థానాలను కైవసం చేసుకున్నారని రాష్ట్ర వ్యాప్తంగా 45శాతం మేరకు బిఆర్ఎస్ విజయం సాధించిందన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైందన్నారు. బిఆర్ఎస్ హయంలో రైతుబంధు 73వేల కోట్ల నగదు 70లక్షల ఖాతాల్లో జమ అయ్యాయని నేడు అట్టి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధు వస్తదో రాదోనని రైతులు ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ ప్రజలు గత ఎన్నికల్లో పోతే మా ఒక్క సీటు పోతుందని అధికారంలో మాత్రం కేసీఆర్ ఉంటాడని అనుకున్నారని అందరూ అదేరీతిలో ఆలోచించడం వలన కేసీఆర్ ముఖ్యమంత్రి ఎలా అవుతాడని అర్థంకాలేదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హాయంలో 3400తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనుల రిజర్వేషన్‌ను 6నుండి 10శాతానికి పెంచామని గుర్తుచేశారు. 420హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రజల అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెక్కారని అన్నారు. బిఆర్ఎస్ సర్పంచ్‌లు ఎలాంటి ప్రలోభాలకు తలొంచ్చద్దని మీకు వచ్చే నిధులు నేరుగా కేంద్రం నుండి మీ పంచాయతీ ఖాతాల్లో జమ అవుతాయని సూచించారు. మానుకోట మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తండ్రి శేషారెడ్డి ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి నూకల రాంచందర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచందర్, మాజీ మంత్రులు దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలు, పట్టణాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్నారు. నూకల రామచంద్రారెడ్డి విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు చేసి అంచెలం చెలుగా ఎదిగి ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. వారి రాజకీయ ప్రస్థానంలో రాజకీయాలంటే ఇలా కూడా చేయొచ్చనేది ఈ రోజు వేదిక మీద ఉన్న ప్రముఖులందరూ గుర్తుచేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. చట్టం భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని రెవెన్యూ చట్టంలో అనేక సంస్కరణలు తీసుకరావడమే కాకుండా గిరిజన ప్రాంతమైన ఈప్రాంతంలో లంబాడి సోదరులకు ఉపయోగపడే చట్టాలతో పాటు లంబాడిలను ఎస్టీజాబితాలో కావాలని ఆనాటి కెబినెట్‌లో కొట్లాడి ఒప్పించాడని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సహచర మంత్రులతో సంప్రదించి నూకల రాంచంద్రారెడ్డి పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేస్తానని అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళినాయక్, దివంగత నూకల రాంచంద్రారెడ్డి మనువరాలు రాధికరెడ్డి, మాజీ ఎంపి వినోద్‌కుమార్, మాజీ ఎంపి సీతారాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్, భరత్ చందర్‌రెడ్డి, మాజీ ఎంపి సురేందర్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్యలు రాంచంద్రారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అర్డీవో గణేష్, మున్సిపల్ కమిషనర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## క్యూ లైన్ నిర్మాణంలో వేగం పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

టి.ఎస్. సంబంధిత అధికారులను సూచించారు.శనివారం మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపు ఆదివారం, సెలవు రోజుల లో అధిక సంఖ్యలో భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే అవకాశం ఉందని , వారికి ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మోడల్ క్యూలైన్ నిర్మాణాలు పరిశీలించి పనులలో వేగం పెంచాలని క్యూలైన్లలో ఉండే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని భారీ రాతి స్తంభాలపై త్వరితగతిన బ్రాకెట్లను ఏర్పాటు చేయాలని, ఆలయ ఫ్లోరింగ్ పనులు వేగంగా పూర్తిచేయాలని, సెంట్రల్ లైటింగ్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి, ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్, తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత గుత్తేదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వర్కింగ్ డే అయితేనేం...

**(మొదటి పేజీ తరువాయి..)**



జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు బోసిపోయాయి. అధికారులు, సిబ్బంది పోటిపడి విధులకు దుమ్మాలు కొట్టడంతో పని దినం కాస్త సెలవు దినంగా మారింది. ఈనెల 25,26వ తేదీల్లో క్రిస్మస్ సెలవుల అనంతరం తెరుచుకున్న కార్యాలయాలు సిబ్బందిలేమితో కనిపించాయి. గురు,శుక్రవారాలు ప్రభుత్వ సెలవులు కాగా శనివారం కుడా చాలా మంది సిబ్బంది విధులకు గైర్హాజరయ్యారు. అధికారుల్లో మెజార్టీగా విధులుకు హాజరుకాకపోవడంతో నిత్యం ప్రజలతో కిటకిటలాడే సమీకృత కలెక్టరేట్ వెలవెలబోయింది.

**సెలవుల నుంచి తెరుకొని అధికారులు**

చాలా మంది అధికారులు శనివారం తమ విధులకు హాజరుకాలేదు. కొంత మంది అలా విధులకు హాజరై ఫీల్డ్ విజిట్ అంటూ ఇంటిబాట పట్టిన సందర్భాలున్నాయి. జిల్లా అధికారులకు రానిది చూసి ఆ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది కుడా అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖ, బీసీ,మైనార్టీ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్,ఫుడ్ ఇన్స్పెక్టర్,లీగల్ మెట్రాలజీ, సర్వేల్యాండ్‌రికార్డ్స్, డిపిఒ అధికారులతో పాటు చాలా మంది విధులకు దుమ్మాలు కొట్టినట్లు సమాచారం. పనిదినం కుడా అధికారులేవరు కార్యాలయాల్లో అందుబాటులో లేకపోవడంతో ఆయా కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు.

**కలెక్టర్ ఆదేశాలు పాటించరేం...**

విధులకు హాజరయ్యే ఉద్యోగుల జీతాల్లో కోత విధించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ స్వయంగా ఆదేశించిన అధికారులు పట్టించుకున్న ధాఖాలులు కనిపించడం లేదు. ఇప్పటికే ప్రత్యేక సమావేశం నిర్వహించి మరి అధికారులను కలెక్టర్ హెచ్చరించిన చాలా మంది అధికారుల ప్రవర్తనలో మార్పు వచ్చిన ధాఖాలులు కనిపించడం లేదు. సిబ్బంది విధులకు గైర్హాజరైతే జీతాల్లో కోత పెట్టాల్సిన అధికారులే విధులకు సరిగ్గా హాజరుకావడం లేదనే విమర్శలనడుమ కలెక్టర్ ఆదేశాలను అమలుచేసేది ఏవరనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరి కలెక్టర్ రాహుల్‌శర్మ శనివారం విధులకు హాజరుకాని ఉద్యోగుల వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటారో లేక హెచ్చరించి వదిలేస్తారో మరి చూడాలి




## మెడికల్ బోర్డులో అందరికి న్యాయం చేయండి

**మెడికల్ బోర్డుని మరోసారి నిర్వహించి అందరిని అన్ఫిట్ చేయాలి**

**డైరెక్టర్ ఫా గౌతమ్ పొట్రు కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు**

కొత్తగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త: తెలంగాణ బొగ్గు గని కార్మికు సంఘం గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో డైరెక్టర్ (పా)ని మాజీ మంత్రి హరీష్ రావు కలిసి మాట్లాడారు. సింగరేణిలో నవంబర్ నెల 24,25న జరిగిన మెడికల్ బోర్డు మరోసారి నిర్వహించాలని, మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరడం జరిగింది. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ... ఎప్పుడో1998లో బందు పెట్టిన తండ్రి కొడుకులు ఉద్యోగాలను 2018 నుండి కేసీఆర్ గారు కారుణ్య నియామకాల పేరుతో తండ్రుల ఉద్యోగాలు పిల్లలకి దాదాపు 15000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కానీ రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందు కార్మికుల ముందుకు కాంగ్రెస్ పార్టీ వారు వచ్చి కెసిఆర్ గారు నెలకొక బోర్డు పెడితే మేము రెండు బోర్డు లు నిర్వహిస్తామని 250 గజాల స్థలం ఇప్పిస్తామని, 30 లక్షలు వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని పెర్క్ మీద ఇన్కంటాక్స్ రద్దు చేపిస్తామని ఇవేగాక అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత రికగ్నైజేషన్లు, రీప్రజెంటేషన్ ఏఐటీయుసి, ఐఎన్టీయూసీ యూనియన్స్ మెడికల్ బోర్డును పోగొట్టే ప్రయత్నం చేస్తుందని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కార్మికులు ఎటు పోయినా ఎటు వంటి ఇబ్బంది పడ్డ పర్లేదు అని తమ సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయని అన్నారు. వీరి వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, మెడికల్ బోర్డుకు సంబంధించిన బాధితులు పాల్గొన్నారు.

## నేడు "గంగారంలో" మంత్రి తుమ్మల పర్యటన....

**పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే హాజరుకానున్నారు**

సత్తుపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (సిట్టినాయన) తనయుడు గ్రామ అభివృద్ధి ప్రదాత మండల యువజన కాంగ్రెస్ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ పంచాయతీ భవన నిర్మాణానికి, ప్రకాష్ నగర్ కాలనీలో సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కార్లి రేవతిని గెలిపించిన అనంతరం గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతానని బ్రహ్మాండమైన మేనిఫెస్టోను విడుదల చేసి ఎన్నికల్లో ప్రచారం చేశారు. దానిలో భాగంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మధుబాబు ఆడిన మాట తప్పకుండా తన సొంత నిధులతో ఇంటిగ్రేటెడ్ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బహుశా ఈలాంటి కార్యాలయం రాష్ట్రంలో ఎక్కడ నిర్మించ లేదు ఇక్కడే ఇదే ప్రథమం కావటం విశేషం.

# పడమటికేశ్వపూర్ ప్రజల రుణం తీర్చుకుంటాను

బచ్చన్నపేట, డిసెంబర్27 ప్రభాతవార్త :పడమటికేశ్వపూర్ ప్రజల రుణం తీర్చుకుంటానని పడమటికేశ్వపూర్ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు అన్నారు. పడమటి కేశ్వాపూర్ గ్రామంలో ఎన్నికలముందు ఇచ్చిన వాగ్దానం మేరకు మూడు బోర్లు వేయగా రెండు బోర్లు సక్సస్ అయ్యాయన్నారు. పడమటి కేశ్వాపూర్ గ్రామానికి భవిష్యత్తులో ఈ బోర్లతో నీటిఎద్దడి లేకుండా చేయడం జరిగిందని తెలిపారు. అడినమాట తప్పకుండా గెలిచిన తరువాత వాగ్దానాలు మరవకుండా ప్రజల సమస్యలే తన



సొంత సమస్యలుగా భావించి నెరవేరుస్తున్న నూతన గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ కార్యకర్తలకు సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పల్లరాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు చల్ల శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పడమటి కేశవాపూర్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీ ఎర్రోళ్ల విజయ సోములు, ఉప సర్పంచ్ తాడెం నరేందర్ , వార్డ్ మెంబర్లు తో బిఆర్ఎస్ నాయకులు రాజుపేట గోపాల్ ,వేముల మహదేవ్, గర్నపల్లి వేణు ,గంగరబోయిన రమేష్ ,వేముల హరీష్ ,మేకల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి :సర్పంచ్ నాగలక్ష్మి

బచ్చన్నపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త : గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఆలింపూర్ గ్రామ సర్పంచ్ పాకాల నాగలక్ష్మి అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు అధ్యక్షత వహించిన అనంతరం ఆమె మాట్లాడారు. ప్రజలు తనపై ఉన్న నమ్మకంతో సర్పంచ్గా గెలిపించారని, వారి ఆదరాభిమానాలకు ఐదేళ్లు శిరస్సువంచి సేవ చేస్తామన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను వార్డు సభ్యులు తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. వాటర్ ప్లాంట్ పునరుద్ధించాలని, వార్డుల్లో చెడిపోయిన బోర్లను మరమ్మత్తు చేయించాలని, విద్యుత్తు స్థంబాలు వేయించాలని, కాశనగర్ బోరు నుంచి గ్రామ పంచాయతీతాగునీటి సౌకర్యం



కల్పించాలని సభ్యులు కోరినందున అ పనుల పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ప్రభుత్వం గ్రామానికి మహిళల కోసం మంజూరు ఇచ్చిన మహిళా సమాఖ్య భవనంకు సంబంధించి స్థలం సేకరించి భవనం పూర్తి చేయిస్తామని అన్నారు. దాంతో మహిళా సంఘాల బాధ్యులు ప్రతీ నెలా సమావేశాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడాల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రేవతిగౌడ్, మాజీ ఎంపీటీసీలు దాసారం శ్రీనివాస్, మసూద్ద, వార్డు సభ్యులు స్రవంతి, ఉప్పలయ్య, కుమారస్వామి, నవనీత, బాలక్రిష్ణ, మమత, గణేశ్, మధు, అంగన్వాడీలు విజయ, రమాదేవి, పాఠశాల హెచ్ఎం స్వర్ణతార, ఆశ వర్కర్లు ప్రమీల, స్వప్న, జేఎల్ఎం రాంబాబు, ఫీల్డు అసిస్టెంట్ రాజేశ్వర్, వీవోఏ కవిత, గ్రామైఖ్య సంఘం బాధ్యులు విజయలక్ష్మి, స్వర్ణలత, గ్రామానికి చెందిన వివిదపార్టీల నేతలు దండ్యాల కరుణాకర్రెడ్డి, వంగాల శ్రీకాంత్రెడ్డి, పారుపల్లి నర్సిములు, అంబదాసు, నర్సిములు, సుధాకర్, అశ్విన్, సారమ్మ, సుజాత, కారోబార్ మురళి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ క్రికెట్ ప్రతిభను ప్రపంచానికి అందించాలి

ఎడ్యుకేషన్ కేయు, ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ క్రీడా మైదానంలో రూరల్ క్రికెట్ ఆన్ గ్లోబల్ వికెట్ అనే స్లోగన్ ద్వారా గ్రామీణ ప్రాంతంలోని క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి ప్రపంచ క్రికెట్ కు వికెట్ ను బహుమతిగా అందజేయాలని ఉద్దేశంతో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ 2025 పేరట రెండు గ్రూపులుగా జిల్లాలను విభజించి ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. గ్రూపు ఎ లో



హనుమకొండ, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాలు ఉండగా, గ్రూపు బి లో వరంగల్, పెద్దపల్లి, సూర్యాపేట్, భద్రాద్రి జిల్లాలు ఉన్నాయి. శనివారం ఉదయం హనుమకొండ జిల్లా ఖమ్మం జిల్లాల మధ్య మొదటి పోటీ ప్రారంభించారు. ఈ పోటీలు ఈ నెల27 నుంచి జనవరి ఒకటి వరకు జరుగుతాయని, ఈ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన జట్లలో 10 జట్లులను ఎంపిక చేసి టీపిఎల్ పేరట రాష్ట్రవ్యాప్త పోటీని నిర్వహిస్తామని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ బాధ్యతలు తెలిపారు. ఈ కార్యక్రమము రెడ్ క్రాస్ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి, గుజ్జుల ప్రేమందర్ రెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాద్, డాక్టరు రాజకుమార్, ఇతర తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొని పోటీలను తిలకించారు.

# డాక్టర్ కంటే ఫార్మసిస్ట్ మరింత బాధ్యతాయుతుడు

ఎడ్యుకేషన్ కేయు, ప్రభాతవార్త: డాక్టర్ కంటే ఫార్మసిస్ట్ మరింత బాధ్యతయుతుడు" అని హైదరాబాద్, అరబిందో ఫార్మా డైరెక్టర్ ఏం. మదన్ మోహన్ రెడ్డి అన్నారు, ఈ నెల 27, 28 తేదీలల్లో, హనుమకొండలోని బాల సముద్రం లోని, కాళోజీ కళాక్షేత్రం లో జరుగ సున్న కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబిలీ ముగింపు సమావేశలకు విచ్చేసి, అధ్యాపకులు, పూర్వపు విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధకుల ను ఉద్దేశించి ప్రసంగించారు. గొప్ప కళాశాల అంటే బిల్డింగ్లు, వసతులు కాదు, అక్కడ అధ్యాపకులు చేసే బోధన, విద్యార్థిలోకలిగించే ఆసక్తి, సృజన తోడ్పాటు అన్నారు. ఫార్మసీ కళాశాల లాంటి పరిశోధనా లయాలలో నాణ్యత, భద్రత, విలువలు మాత్రమే గీటు రాయి అన్నారు. ఫార్మసిస్ట్ అంటే డాక్టర్ కంటే ఎక్కువ అన్నారు. రోగి ని రక్షించే మందులను అందించేది ఫార్మసిస్ట్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ గొప్ప విశ్వవిద్యాలయం అని కొనియాడారు. ఫార్మసీ విభాగ పరిశోధనలను అభినందించారు. ప్రపంచం లోనే భారత ఫార్మా రంగం చాలా గొప్పది అన్నారు, 2034 వరకు ప్రస్తుత పేటెంట్ లు కాలం చెల్లుతాయి అని, జెనిరిక ఔషధాలు ప్రధాన భూమిక వహిస్తాయి అన్నారు. గౌరవ అతిధిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ పూర్వపు విద్యార్థి అమెరికా సంయుక్త రాష్ట్రాల ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పూర్వపు సంచాలకులు డాక్టర్ మన్సూర్ ఖాన్ మాట్లాడుతూ ప్రారంభం లో విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల లో ఉన్న తక్కువ వసతులు, ప్రతిబంధకలు, సిమెంట్ రేకుల తరగతి గదులు, ల్యాబ్ లలో చాలా నేర్చుకున్నాం అన్నారు. వైస్ చాన్సలర్, గోల్డెన్ జూబిలీ చీఫ్ ప్యాట్రన్ ఆచార్య కే . ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాల యనికి ముందు ఉంది దారి చూపిన కాలేజీ ఫార్మసీ కాలేజీ అని కొనియాడారు, ఆచార్య హనుమంతరావు, ఆచార్య అమరేశ్వర్ ల నుంచి నేటి తరం అధ్యపకులను, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులను గుర్తు చేశారు, ఆచార్య వి. మల్లారెడ్డి మాట్లాడారు. విశ్వవిద్యాలయనికి కీర్తి, ప్రతిష్టలు తేవాలన్నారు. ఆచార్య వి. కిషన్, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జె. కృష్ణవేణి, ఆచార్య గాదె సమ్మయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల టీచర్ లను రోల్ మాడెల్ గా ఎంచుకున్నారన్నారు.15.00 కోట్ల రుసా నిధులు పరిశోధనలకు ఊతం పలుకుతాయి అన్నారు. ఆచార్య ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ గా సేవలు చేద్దాం అన్నారు, కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి, ప్రవాస భారతీయుడు కన్వీనర్ డాక్టర్ సాంబా రెడ్డి సంయోజకులు గా వ్యవహరించారు. పూర్వ విద్యార్థులు తమ సమయాన్ని, ఆలోచన ను, సహాయాన్ని అందించాన్నారు. ఎంతో మంది పరిశోధకా విద్యార్థులు, ప్రముఖ కంపనీ ల

## నేరాలు-దారుణాలు

### చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..




జనగామ టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త : జనగామ జిల్లా కేంద్రంలో చైనా మాంజా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. శనివారం జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి ఎస్సై చెన్నకేశవులు పోలీస్ సిబ్బందితో కలిసి జనగాం పట్టణ పరిధిలోని వివిధ దుకాణాలు, వాణిజ్య కేంద్రాలలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా అక్రమంగా మాంజాను నిల్వ చేసి విక్రయిస్తున్న దుకాణదారులను సిఐ సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా మాంజా విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలిపారు. మాంజా వాడకం వల్ల ప్రజలకు, ముఖ్యంగా పిల్లలు, యువత పక్షులకు ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం చైనా మాంజాను పూర్తిగా నిషేధించిందని వివరించారు. ప్రజలు భద్రతను దృష్టిలో ఉంచుకుని నిషేధిత మాంజాను కొనుగోలు చేయకూడదని, విక్రయించకూడదని సూచించారు. ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, రాబోయే పండుగలు గాలిపటాల సీజన్ దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీస్ అధికారులు తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, అక్రమ మాంజా విక్రయాల సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# ఆర్టిఐ చట్టం పై అవగాహన తప్పనిసరి..
# జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సమాచార హక్కు (ఆర్.టి.ఐ)చట్టం 2005, ద్వారా పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారం పొందే హక్కును కలిగించిందని, తద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వరంగల్, రీజినల్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ శాఖల అధికారులకు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో శిగి, చట్టం మీద అవగాహన కల్పించారు. ప్రభుత్వ అధికారులకు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన తప్పనిసర అని పేర్కొన్నారు ప్రజలు అడిగే సమాచారాన్ని సరైన సమయంలో, ఖచ్చితత్వం తో అందించాలీ అంటే చట్టం లో ఉన్న అన్ని అంశాలు క్షుణ్ణం గా తెలిసి ఉండాలన్నారు. ప్రతి కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ , అప్పీలేట్ అథారిటీలు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు ఈ శిక్షణ లో భాగంగా రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ మార్గం కుమార్ స్వామి, ట్రైనర్ మోహన క్రిష్ణ, జిల్లా కోఆర్డినేటర్ లు చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ స్థాయినుండి జిల్లాస్థాయి వరకు అధికారులు తీసుకోవలసిన చర్యల పైన, చట్టం లోని నిబంధన లను అధికారులకు వివరించారు.




వ్యవస్థాపకులు, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు, గోల్డెన్ జూబ్లీ అలుమనీ డైరెక్టరి ని ఆవిష్కరించారు, డాక్టర్ రమణ కుమార, డాక్టర్ ఏ. రామ కిషన్, డాక్టర్ జి. రామ్ ధన్, పలువురు విశ్రాంత ఆచార్యలు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. 28 వ తేదీ ఆదివారం కొనసాగుతాయి అని నిర్వాహకులు తెలిపారు.

# అసెంబ్లీ సమావేశాల్లో కాటారం సమగ్రాభివృద్ధికై మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడాలి

-వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్




**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త** రేపటి నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో కాటారం సబ్ డివిజన్ సమగ్ర అభివృద్ధికై 500 కోట్ల అంశంపై మంత్రి మాట్లాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.గత కొన్ని ఏళ్లుగా మంత్రి కుటుంబాన్ని కాటారం సబ్ డివిజన్ ప్రజలు ఆదరిస్తున్నారని, 500 కోట్ల నిధులు తీసుకొచ్చి ప్రజల రుణం తీర్చుకోవాలన్నారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడకుంటే ఊరుకునేది లేదని, వారి ఇల్లు ముట్టడికైనా వెనకాడబోమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్ తెలిపారు. కాటారం సబ్ డివిజన్ సమగ్ర అభివృద్ధికై 500 కోట్ల నిధులు కేటాయించాలని ఆ నిధులతో కాటారంకేంద్రంగా వంద పడకల ఆసుపత్రి మినీ స్టేడియం అంబేద్కర్ గారి పేరు మీద విజ్ఞాన కేంద్రం కమ్యూనిటీ హాలు ఉండే విధంగా, ఎడ్యుకేషనల్ హబ్ యువకులకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రెండు పరిశ్రమలు కాటన్ జిన్నింగ్ వ్యాపార పరిశ్రమ లాంటివి ఏర్పాటు చేయాలని, అన్ని మండలాలలో డిజిటల్ లైబ్రరీను ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా వినతి పత్రాలు వినూత్న రూపాలలో పోరాటాలు చేస్తున్నామని మంత్రికి స్వయంగా పలుమార్లు ఈ కేంద్రము వారిని ఎక్కువసార్లు ఆదరించిందని ప్రాతినిధ్యం ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేందుకు కాటారం సబ్ డివిజన్ అభివృద్ధికై 500 కోట్ల నిధులు తీసుకురావడంలో వారి బాధ్యత ఎంతైనా ఉందని, దానికోసం వారు ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉన్నదని, రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి తర్వాత ఆ స్థాయి ఉన్న నాయకుడిగా మంత్రి శ్రీధర్ బాబుకి ఆ పేరు ప్రఖ్యాతలు వచ్చాయని, అయినా కడుపులో పెట్టుకున్న తల్లిని మర్చిపోయి పాలన కొనసాగిస్తున్నట్లుగా వారి విహార శైలి ఉన్నదని కోటి యాభై లక్షల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేశామని ప్రకటించుకుంటున్నారని, ఇది సరైంది కాదని వారిని వారి కుటుంబాన్ని నిత్యం కాటారం సబ్ డివిజన్ ప్రజలు ఆదరిస్తున్నారని కానీ ఏండ్లుగా వాళ్ళ వెనకబాటు తనానికి వారి కుటుంబమే భాగస్వామ్యం అవుతున్నట్టుగా పరిస్థితులు కనబడుతున్నాయని అన్నారు. ఎన్నిసార్లు పదుల అనుభవించిన కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో 78ఏండ్ల స్వాతంత్రం తర్వాత కూడా గుడిసెల్లో నివసించే పేదలు ఇంకా ఉన్నారని, విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక విద్యార్థి దశనుండే గంజాయి లాంటి మహమ్మారికి అలవాటైపోయి రౌడీలుగా మారే అటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అందుకోసమే ఇప్పటికైనా మంత్రి దీనిపైన దృష్టి సారించి చొరవ తీసుకొని రేపటి నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో సబ్ డివిజన్ సమగ్ర అభివృద్ధికై 500 కోట్ల నిధులు తీసుకురావటంలో ఆ అంశంపై కీలకంగా చర్చించే విధంగా ఆయన మాట్లాడాలని, ముఖ్యమైన పాత్ర పోషించాలని కాటారం సబ్ డివిజన్ రుణం తీర్చుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వారు గనక అసెంబ్లీ సమావేశాలలో ఆ అంశం పైన చర్చ పెట్టకపోతే సహనం వీడి వారి ఇంటి ముట్టడికైనా వెనకాడకుండా కార్యక్రమాల్ని రూపొందిస్తామని, దానికి వారే బాధ్యులని, నిధులుచున్న మినీ స్టేడియంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాలు కూడా పూర్తి చేయలేని పరిస్థితిలో వారున్నారని, వీటన్నిటి దృష్ట్యా పూర్తిస్థాయి కార్యక్రమాలను రూపొందించి పోరాటాలని ఉధృతం చేసేందుకు సిద్ధమవుతామని శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్, సందీప్, గణేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




## సింగంపల్లి సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

-పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన మంత్రి శ్రీధర్‌బాబు



**మహాముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త** మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సింగంపల్లి సర్పంచ్ బంధం బసవయ్య మాజీ ఎంపీటీసీ తాటి లచ్చయ్య, మహాముత్తారం సర్పంచ్ కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ బసవయ్యను మంత్రి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ బసవయ్య మాట్లాడుతూ..మంత్రి శ్రీధర్‌బాబు చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. సింగంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఆద్యంతం..అయ్యప్ప నామం...

-వైభవంగా అయ్యప్ప మండలి పడిపూజా..

**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా



కాటారం మండల కేంద్రంలో శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపకులు బచ్చు లలిత-అశోక్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పడిపూజా ఆంధ్రప్రదేశ్ తెనాలికి చెందిన జీవి శాస్త్రి చేతుల మీదుగా మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప..స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంత మార్మోగింది. మహాపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు గండూరి భాను ప్రసాద్ శర్మ, వేదపండితులు నిఖిల్, ఆలయ కమిటీ ప్రతినిధులు పిచరా రామకృష్ణ రావు, అయిత వెంకన్న, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, పసుల రాంచంద్రం, మద్ది నవీన్, పెండ్యాల రంజిత్ కుమార్, జక్కు మొగిలి, చీమల రాజు, కామిడి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్య.

**చిట్యాల, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని సర్పంచ్ తౌటం లక్ష్మి , నాలుగవ వాడు సభ్యుడు నవీన్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని 4,5 వ వార్డులను సోమవారం సందర్శించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని వార్డు సభ్యుడు తౌటం నవీన్ తెలిపారు. సామాజిక సేవ కార్యక్రమాల కోసం తాము సర్పంచిగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తాము చేస్తున్న ప్రయత్నానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు కాటారంలో నిరసన

**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



నేడు ఉదయం 11గంటలకు కాటారం మండలకేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వ్యతిరేఖిసూకత టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్ర ఐటీ. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని కాటారం కూడలిలో చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రాడ్కా ఫుల్ స్టాప్‌ఖి కార్యక్రమం ద్వారా సైబర్ నేరాలపై అవగాహన

**మొగుళ్లపల్లి, డిసెంబర్26, ప్రభాత వార్త:** జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "ప్రాడ్కా ఫుల్ స్టాప్‌ఖి పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమంలో మండలంలో సైబర్ నేరాల నివారణ కోసం ఎస్సై అశోక్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంజేపి పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎఎస్సై ప్రకాష్, సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఎస్సై ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రాడ్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి స్టాక్ మార్కెట్లో పెట్టుబడి తక్కువ సమయంలో ఎక్కువ లాభం లాంటి మోసపూరిత పెట్టుబడి గురించి, డిజిటల్ అరెస్ట్ వంటి బయపెట్టే మరియు మభ్యపెట్టే విధంగా వచ్చే అపరిచిత కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అలాగే వివిధ రకాల సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాడ్కా ఫుల్ స్టాప్ కాంపెయిన్ యొక్క ప్లేడ్జు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నందున ఏ అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మమత, కృష్ణ, విజయ్ హృదయంజలి, కృష్ణ , రవి, శంకర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీకి రమేష్, శశిధర్, సంతోష్ ఎంపిక

-కాటారం గిరిజన గురుకుల విద్యార్థుల ప్రతిభ

-రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికపై హర్షం..

-క్రీడాకారులకు అభినందించిన ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి



**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త** రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కాటారం గిరిజన గురుకుల బాలుర క్రీడాకారులు ఎంపికైనట్లు శనివారం తెలిపారు. 69వ ఎస్‌జిఎఫ్ యు/14 ఇయర్స్ స్టేట్ లెవల్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ 27నుండి 29 వరకు మహబూబ్‌నగర్‌లోని నారాయణపేటలో జరిగే టోర్నమెంట్‌కు కాటారం ట్రైబల్ వేల్ఫేర్ హ్యాండ్‌బాల్ అకాడమీ క్రీడాకారులు ముగ్గురు పి.రమేష్, డి.శశిధర్, బి.సంతోష్‌లు అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరపున రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని వరంగల్ జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరీ సారంగపాణి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరీ జైపాల్ తెలిపారు. క్రీడాకారుల ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, డిప్యూటీ వార్డెన్, పాఠశాల, కళశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు క్రీడాకారులను అభినందించారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ శనివారం భూపాలపల్లి లోని కళాశాలలో ఏబీవీపీ వరంగల్ విభాగ్ నాయకులు ఆవిష్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉన్న ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జనవరి 3 ,4, 5 తేదీలలో శంషాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు కదలి రావాలని సభ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏబీవీపీ జిల్లా నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య సమాజ అభివృద్ధికి మూలాధారం

### -పదొవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



చిన్నగూడూరు,డిసెంబర్27,ప్రభాతవార్త:

విద్య సమాజ అభివృద్ధికి మూలాధారం అని మహబూబాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ నాగవాణి అన్నారు. శనివారం చిన్నగూడూరు మండలం జయ్యారం ప్రభుత్వ పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా వనరులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యే సమాజ అభివృద్ధికి మూలాదారం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని పోటీ పరీక్షలకు సిద్దమయ్యేలా ఉపయోగపడుతాయని పెర్కొన్నారు. ఈ మేరకు ఉపాద్యాయ బృందం డాక్టర్ నాగవాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బయ్యారం,డిసెంబర్27,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలోని చెరువుముందు కొత్తగూడెం గ్రామంలో ఈ నెల 15న చింత సునిల్ పురుగుల మందు త్రాగడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

కోదాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త :

ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశంలోని 28 రాష్ట్రాల తో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కొరకు ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యర్రా శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత



దుగ్గొండి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని మద్రిపల్లి గ్రామానికి చెందిన కుక్కముడి సారమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ప్రార్థీవ దేహానికి స్థానిక సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. దహన సంస్కారాలకు రూపాయలు 5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రంజిత్‌నాయక్. ద్యాగం ప్రతాప్, కుంటు రాజ్‌కుమార్, కుక్కముడి రాజేందర్ కవిత, ద్యాగం రాణి నర్సింగం, ద్యాగం శివాజీ, అల్లాపురం ప్రదీప్, మాస మొగిళి, మైదం పద్మాకర్, కుక్కముడి శ్రీనకు, మైదం దిలీప్, దామ రాజు, పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులకు అండగా ఉంటాం



దుగ్గొండి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులకు అండగా ఉంటామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి, తొగర్రాయి, తిమ్మంపేట, మహమ్మదాపురం, మద్రిపల్లి, వెంకటాపురం గ్రామాల్లో శనివారం ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయా గ్రామాల అభ్యర్థులను పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి మాట్లాడారు. ఓటమి చెందిన అభ్యర్థులకు పార్టీలో భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అభ్యర్థులకు వారి కుటుంబ సభ్యులకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందన్నారు. ప్రజాసేవ లక్ష్యం అన్నారు. ఇదే పోరాటస్ఫూర్తితో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందజేయాలని వచ్చే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని ఆశీర్వదిస్తారని అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు, సర్పంచ్ శంకేసి కమలాకర్, మాజీ సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, మహేందర్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి పై దాడి కేసు నమోదు..

ప్రభాతవార్త ఖమ్మం రూరల్.

దాడి కేసులో పలువురి పై రూరల్ పోలీసుల కేసు నమోదు చేశారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కూసుమంచి మండల కేంద్రానికి చెందిన మహ్మద్ ఎర్షాద్ అబ్మద్ అహ్మద్ కుటుంబ సభ్యులు ఈ నెల 24 రాత్రి రూరల్ మండలం బైపాస్ నందు గల రామ్లీలా ఫంక్షన్హాల్లో ఓ వివాహ వేడుకకు వచ్చారు. ఈ ఫంక్షన్లో పాత కక్షలను మనస్సులో పెట్టుకుని బంధువులైన ఆసియా, సుమయ, మహ్మద్ నజీర్ అహ్మద్ , అజ్రా, ఫర్హానాలు , రుబీనా , నేహాల్లు కసిలి , ఎర్షాద్ అహ్మద్ తో పాటుగా వాళ్ల అక్కల పై దాడి చేసి గాయపరచడంతో కాకుండా చంపుతామని బెదిరించారు . ఈ ఘటనలో గాయపడ్డ మహ్మద్ ఎర్షాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు పై వ్యక్తులకు దాడి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ సీఐ ముష్కరాజు తెలిపారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 27

ఎటువంటి అనుమతులు లేకుండా మండలంలోని అమ్మగారిపల్లి గోదావరి నది నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం అశ్వాపురం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. అశ్వాపురం తహసిల్దార్ మణిదర్ ఆదేశాల మేరకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పాయం నాగేశ్వరరావు కు సంబంధించిన ట్రాక్టర్ ను పట్టుకుని కేసు నమోదు చేసి అశ్వాపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ లక్ష్మణ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## పిడిఎస్‌యు మహాసభను విజయవంతం చేయండి



నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదిన పిడిఎస్‌యు మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అన్నారు. శనివారం అందుకు సంబందించిన గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని యుజిసి నూతన విధానాలు వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నాయని అంతేగాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన, అంశాలను ప్రవేశపెడుతున్నదని ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యము కర్మ సిద్ధాంతాన్ని భూత వైద్యము ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు కార్యకర్తలు సుభాష్ చంద్రబోస్, రాకేష్ చింటు, భస్కర్, చరణ్, వినయ్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు శనివారం బియ్యం పంపిణీ చేశారు ఇటీవల గ్రామానికి చెందిన పిట్టల కట్టమ్మ అనారోగ్యంతో ఇచ్చిందారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. కాగా నంబర్ వన్ కాలనీలో మట్టేవాడ మస్తాన్ అనే వ్యక్తి మృతిచెందగా విషయం తెలుసుకున్న కంది కృష్ణ చైతన్య రెడ్డి మాజీ సర్పంచ్ కుండే మల్లయ్యలు అతని మృతి పట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జీ జున్నుతుల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు గొడిశాల భవానీ, మూడు రమేష్, ఈసంపల్లి ఐలయ్య, మాజీ జెడ్పీ కో ఆప్షన్ ఎండి రఫీ,మండల ఉపాధ్యక్షులు కుస్మా నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, శ్రీధర్ రెడ్డి, సాధు నర్సింగరావు, నర్మెట సాంబయ్య, పసునూరి యాకోబు,కోల విజయ్ జంగిలి ఏషోబు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, పందిర్ల రాజేందర్, సాధు రాజు, పాల్గొన్నారు.

## సర్పంచ్‌ని సన్మానించిన తహసీల్దార్

ఖానాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన దాసరి రమేష్ శనివారం ఖానాపురం తహశీలార్దు నంగునూరు రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలవగా నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన దాసరి రమేష్‌ను తహశీలార్దు నంగునూరు రమేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు ప్రజలకు అందుతాయని దీనికి మీ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీలార్దు రాజా రేణుక, ఆర్.ఐ లు గాయత్రి,స్వామి రికార్డు అసిస్టెంట్లు సుధాకర్ శివకోటి జీపీవోలు స్వప్న,రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# జాతర అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ శనివారం రాత్రి ఆకస్మికంగా పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించి పనులను వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తుల రద్దీ అధికంగా ఉండే క్రమంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టే విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పాలు సూచనలు చేశారు.







# సేంద్రియ మందుతో నల్లతామర పురుగు అంతం

### తామర పురుగులు నివారణకు థ్రిప్స్ క్లియర్ తో మంచి ఫలితాలు

### సైంటిస్ట్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్





**మంగపేట డిసెంబర్27, ప్రభాతవార్త.** నల్లతామర నివారణకు సేంద్రీయ మందు థ్రిప్స్ క్లియర్. భూసారం పెంచేందుకు, నేల తల్లిని కాపాడుకునేందుకు రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సూచిస్తున్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు మార్కెట్ లో అధిక ధరలు ఉండడం తో రైతులు మంచి లాభాలు పొంద వచ్చు. ముఖ్యంగా మిర్చి,పత్తి పంట సాగులో ప్రధాన శత్రువుగా మారిన నల్ల తామర పురుగు నివారణకు సేంద్రియ మందు థ్రిప్స్ క్లియర్ పిచికారితో అడ్డుకట్ట వేయవచ్చని థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు కనుగొన్న జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డా.పాప తోటి నరేంద్ర కుమార్ తెలిపారు. శనివారం మంగపేట మండలంలోని కమలాపురం, తిమ్మంపేట, రాజుపేట, కత్తిగూడెం గ్రామాలలోని మిరప పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ క్రమంలో మిరప పంటలో నల్లతామర పురుగు, ఎర్రతామర పురుగు నివారణకు థ్రిప్స్ క్లియర్ పిచికారి చేసిన రైతుల అనుభవాలు తెలుసుకున్నారు. థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు వాడకంతో మిరప పంటలు నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు ఉధృతి తగ్గిందని రైతులు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్ పాప తోటి నరేంద్ర కుమార్ కి రైతులు తెలిపారు. మిరప పంటలో నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు ఈ మందు మెరుగ్గా పనిచేస్తుందని రైతులు తెలిపారు.థ్రిప్స్ క్లియర్ ఆర్గానిక్ మందు పిచికారితో తామర పురుగులు అంతం.మిరప పంటలో వచ్చిన నల్ల తామర పురుగు, ఎర్ర తామర పురుగు నివారణకు జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డాక్టర్ పాపతోటి నరేంద్ర కుమార్ కనుగొన్న థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు పిచికారితో తామర పురుగులు నివారించబడుతున్నాయని,దీనితో పంట దిగుబడి అధికంగా ఉంది.మిరుప తోట ఎటువంటి ముడత లేకుండా ఆరోగ్యకరమైన ఎదుగుదలతో మంచిగా ఉందని కమలాపురం గ్రామానికి చెందిన రైతులు చింతా గోపాలకృష్ణ, చింతా పున్నారావు, పచ్చా శేషగిరిరావు, తిమ్మంపేట రైతుపోకల శ్రీకాంత్, పూజారి ఆదినారాయణ థ్రిప్స్ క్లియర్ సేంద్రీయ మందు పనితనాన్ని తెలిపారు.తామర పురుగులు నివారణకు థ్రిప్స్ క్లియర్ తో మంచి ఫలితాలు. సైంటిస్ట్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్.మనదేశంలో మిర్చి, పత్తి, మామిడి, ద్రాక్ష, కూరగాయ పంటకు నల్ల తామర అపార నష్టాన్ని కలిగిస్తోంది.పంటలు పూత దశలో ఉన్నప్పుడు ఇది వ్యాపిస్తోంది.పూత రాలిపోతూ మొక్క నల్లగా మారుతుంది.ఈ ప్రభావం కాత పైన పడుతోంది. చాలాసార్లు పంటలో 50 శాతం పైగా నష్టపోవాల్సి వస్తోంది.దీని నివారణకు సరైన మందు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అగ్రహా బ్లో జీపీ అవెన్స్ అనే అంకుర సంస్థ వారు థ్రిప్ క్లియర్ రూపొందించాము.ఇది తొలి సేంద్రియ నల్లతామర నాశిని.లీటరు నీటికి ఐదు నుంచి ఆరు మిల్లీలీటర్ల థ్రిప్స్ క్లియర్ మందును కలిపి పిచికారి చేస్తే నల్ల తామర పురుగును,ఎర్ర తామర పురుగును నివారించవచ్చు. దీనితో పంట చేను కూడా మంచి ఎదుగుదలతో ఉంటుంది. మిర్చి పంటల క్షేత్రాలను సందర్శించిన కార్యక్రమంలో జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు,థ్రిప్స్ క్లియర్ రూపకర్తలు డాక్టర్ గాజుల ప్రభాకర్, డాక్టర్.పాపతోటి నరేంద్ర కుమార్, రైతులు చింతా గోపాలకృష్ణ, చింతా పున్నారావు, పచ్చా శేషగిరిరావు,పోకల శ్రీకాంత్, రైతు పూజారి ఆదినారాయణ,థ్రిప్స్ క్లియర్ డీలర్ జమ్ముల బాలక్రిష్ణా రెడ్డి,బత్తుల ప్రణీత్ ఉన్నారు.

## మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల, వెంబావి గ్రామాల్లో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను శనివారం గ్రామ పంచాయతీ కార్యా లయాల్లో సర్పంచులు జోగు సురేష్, గుణగంటి అలివేలువెంకన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ములుగు వార్త

## సైబర్ మోసంతో 4లక్షల 80వేలు దోపిడీ.

### సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు మండలం, రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సైబర్ మోసానికి గురై 4 లక్షల80 వేలు నష్టపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడు తన స్మార్ట్ ఫోన్, ఓ సిమ్ కార్డు ఉపయోగిస్తూ, యూపీఐ యాప్ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నాడు. 24 డిసెంబర్ న సాయంత్రం 5:00 గంటల సమయంలో, తన మొబైల్‌లోని యూపీఐ యాప్ ద్వారా మెడికల్ షాప్‌కు 700 రూపాయలు బదిలీ చేయడానికి ప్రయత్నించగా, ఖాతాలో నగదు నిల్వ లేదని చూపించింది. వెంటనే తన సంబంధిత బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్ పరిశీలించగా డిసెంబర్ 23న తన ఖాతా నుండి 4లక్షల80వేలు ఒక తెలియని ఖాతాకు అక్రమంగా బదిలీ అయినట్లు గుర్తించాడు.తాను సైబర్ మోసానికి గురైనట్లు తెలుసుకున్న బాధితుడు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేశాడు.ఇట్టి సంగటన పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని ములుగు ఎస్సై వేంకటేశ్వర రావు తెలిపారు.సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారుల సూచన.ప్రజలు తమ బ్యాంకు ఖాతాలలో లేదా ఆన్‌లైన్ యాప్‌లలో ఏదైనా అనుమానాస్పద లేదా మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ కంట్రోల్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలి. ముఖ్యంగా లావాదేవీ జరిగిన 24 గంటల లోపు ఫిర్యాదు చేస్తే, నష్టం జరిగిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు తెలిపారు.ప్రజలు అపరిచిత లింకులు, కాల్స్, మెసేజీలకు స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని, ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## ఇంటర్మీడియట్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.






**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన పలితాలు సాధించాలని, ప్రతీ ఒక్క విద్యార్థి ఉత్తీ ర్ణత సాధించేలా పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీ డియట్ పరీక్ష ఫలితాల్లో ఆయా కళాశాల వారిగా గత ఏడాది, ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గూర్చి ప్రిన్సిపాల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్, ఆధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టి చదివించాలన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో బోర్డ్ పరీక్షల వరకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చెయ్యాలని పిల్లలకు ప్రత్యేక తరగతులు పెట్టాలనీ ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత కావాలని ఆదేశించారు. ప్రతి విద్యా ర్థులనీ ప్రోత్సహించి చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఏడాదీ ఎక్కువ మొత్తంలో కళాశాలలో అడ్మిషన్లు వస్తాయని అది దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్, ఆధ్యాపకులు విధులు సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థులకు మంచి చదువు క్రమశిక్షణ నేర్పించి వారు ఉన్నత శిఖరాలకు చేరుకు నేలా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి డి. చంద్ర కళ ఆయా కళాశాలల ప్రిన్నిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వయా రామప్ప







## రామప్ప కు వేలాదిగా తరలివస్తున్న భక్తులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మేడారం జాతర సమీపిస్తున్న కొద్ది ముందస్తుగా సమ్మక్క సారక్క దర్శనాల కోసం వేలాదిగా భక్తుల తాకిడి ఎక్కువైంది. ఈ క్రమంలో వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయానికి సైతం దర్శనాలు పెరిగాయి. రెండేళ్లకు ఒకసారి వచ్చే మేడారం జాతర కోట్లాదిమంది ప్రజలు సమ్మక్క సారక్క దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. కాగా మేడారం పోయే దారిలో ప్రముఖ శైవ క్షేత్రం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఉండడంతో దూరప్రాంత భక్తులు తప్పని సరిగా రామప్పని దర్శించుకోవడం ఆన వాయితీగా మారింది. గత నాలుగు సంవత్సరాల క్రితం రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడంతోనే పర్యాటకుల సంఖ్య గణ నీయంగా పెరిగింది. అందులోనూ విదేశీయులు తాకిడి మరి ఎక్కువైంది. రెండు తెలుగు రాష్ట్రాలలో యునెస్కో గుర్తింపు పొందిన ఏకైక దేవాలయం రామప్ప దేవాలయం కావడంతో ప్రపంచవ్యాప్తంగా రామప్ప దేవాలయానికి పేరు ప్రఖ్యాతలు వచ్చాయి. ఈ సందర్భంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల వారు దేశ విదేశీయులు సైతం రామప్ప దేవాలయం శిల్ప సౌందర్యాన్ని చూసి ఎంతో మంత్ర ముగ్ధులవుతున్నారు .ఇంతకు ముందు ప్రభుత్వ సెలవు దినాలలో మాత్రమే ఎక్కువగా వచ్చేవారు, కానీ యునెస్కో గుర్తింపు వచ్చినప్పటినుండి వారంతంగా ప్రతిరోజు వేలాదిగా భక్తులు వచ్చి రామప్ప దేవాలయాన్ని దర్శించుకుంటున్నారు. ఇదే సందర్భంలో ఒకే జిల్లాలో మేడారం సమ్మక్క సారక్క, రామప్ప, దేవాలయాలు ఉండటం వలన జాతరకు వచ్చే భక్తులు జిల్లాలో ఎక్కడెక్కడ దర్శినియ ప్రదేశాలు ఉన్నాయనే విషయాన్ని తెలుసుకుని ముందుగానే పూర్తి సమాచారంతో ప్రణాళిక ప్రకారం భక్తులు బయలుదేరుతున్నారు. అంతేకాకుండా రామప్ప దేవాలయానికి వీఐపీల తాకిడి మరి ఎక్కువైంది. ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రభుత్వ అధి కారులు సినీ ప్రముఖులు విదేశీయులు తదిత రులతో రోజు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. దీంతో రామప్ప దేవాలయం భక్తులతో కిటికీటల ాడుతుంది. అయితే భక్తుల దర్శనాల కోసం వివిధ మెరుగైన సౌకర్యాల కోసం ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ చేసి తగిన దేవాలయం వద్ద ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### మేడారం జాతర సందర్భంగా రామప్పలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

**సర్పంచ్ చల్లగొండ రాజు రామప్ప**



దేవాలయానికి దేశ విదే శీయులు కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు వచ్చి దర్శించు కుంటున్నారని అంతే కాకుండా మేడారం జాతర సంద ర్భంగా ముందస్తుగా ముక్కులు చెల్లించుకోవడం కోసం మేడారం సమ్మక్క సారలమ్మలనే కాకుండా రామప్ప దేవాలయానికి సైతం రోజువారిగా వేలాదిమంది భక్తులు వచ్చి దర్శించు కుంటు న్నారని అందుకు అనుగుణంగా భక్తులకు తగిన సౌకర్యాలతో పాటు త్వరగా దర్శనాలు కల్పించేలా ఏర్పాట్లు చేయాలని స్థానిక పాలంపేట గ్రామ సర్పంచ్ చల్లగొండ రాజు అధికారులను కోరారు. రామప్ప దేవాలయం సాయంత్రం వేళల్లో అంధకారంలో ఉంటుందని అలా కాకుండా భక్తి భావంతో పాటు శివుని ప్రతిమ గల విద్యుత్ దీపాలంకరణ దేవాలయం ఉట్టిపడేలా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. అలాగే దేవాలయం ప్రాంగణంలో వైద్య సదుపాయంతో పాటు భక్తులు విశ్రాంతి కోసం వసతి గృహాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ అన్నారు. రామప్ప దేవాలయానికి రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారిందని ఆర్టీసీ అధికారులు హనుమకొండ, ములుగు, పరకాల, భూపాలపల్లి, నుండి రామప్ప దేవాలయానికి రోజు ఆర్టీసీ బస్సులు నడిచే విధంగా చర్యలు చేపట్టాలని సర్పంచ్ కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను సర్పంచ్ రాజు కోరారు.

### రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న దిల్ రాజు కుటుంబం

పాలంపేట గ్రామంలోని రామప్ప దేవా లయాన్ని ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు సతీమణి తేజస్విని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తేజస్వినికి పూజారులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయం గైడ్ తాడబోయిన వెంకటేష్ దేవాలయం యొక్క ప్రాశస్యతను తెలియజేశారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో గని కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనక్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని సింగరేణి భవన్ లో శనివారం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెండేళ్ల క్రితం సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు పరిష్కరించబడిన డిమాండ్లు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న అంశాలు ప్రభుత్వ హామీలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును సెక్రటేరియట్ లో కలిసి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం చొరవ చూపాలని కోరారు. ప్రధానంగా కూల్ ఇండియా లిమిటెడ్ ఉద్యోగులు సింగరేణి అధికారుల మాదిరిగా గని కార్మికులకు పెర్క్స్ పై ఆదేపన్ను మినహాయింపు, ఇవ్వాలని సొంతింటి పథకాన్ని అమలు చేయాలని, మారుపేరుకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని, మెడికల్ బోర్డు పనితీరులు సంస్కరణలు చేపట్టాలని, విజిలెన్స్ విభాగంలో పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు మానవతా దృక్పథంతో మరోసారి ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐ ఎన్ టి సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి నీ కలసి సమస్యల పరిష్కారం కు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాకూర్ మక్కాన్సింగ్ తోపాటు ఏరియాలో చెందిన 40 మంది ఐఎన్టీయూసీ నాయకులు హాజరయ్యారు. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియా నుండి ఇన్చార్జ్ వైస్ ప్రెసిడెంట్ హుస్సేన్, కేంద్ర కమిటీ నాయకులు రాజేందర్, జోగబుచ్చయ్య ,శేషారత్నం ,వేణుగోపాల్, సంపత్, రాజు పాల్గొన్నారు.

## ఈనెల 31న రామప్ప చెరువు తైబంది

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోనీ పాలంపేట గ్రామంలో గల రామప్ప చెరువు పంట సాగు కోసం తేదీ: 31122025, బుధవారం రోజున ఉదయం 11.00 గంటలకు పాలంపేట గ్రామ రైతు వేదికలో యాసంగి 202526 రామప్ప కాలువలకు సంబంధించి తైబంది సమావేశం నిర్వహించడం జరుగుతుందని నీటిపారుదల శాఖ డి ఈ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వెంకటాపూర్ మండల ప్రజాప్రతినిదులు, రైతులు, సంబంధిత అధికారులు ఈ సమావేశంలో పాల్గొని తగు సలహాలు సూచనలు ఇస్తూ సహకరించవలసిందిగా రవీందర్ కోరారు.

## పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలి

**కట్టంగూర్ డిసెంబర్ 27, ప్రభాతవార్త,**

మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకందారులు సద్వి నియోగం చేసుక కోవాలని కట్టంగూర్ మండలం లోని ఎర్సాని గూడెం సర్పంచ్ ఆకిటి శంకర్ కోరారు. ఎర్సాని గూడెం, పామనగుళ్ళ ఉప సర్పంచ్ బండారు నవనీతా, వార్డ్ నెంబర్ అనిత నాగమణి సాయి కూమార్ గ్రామాల్లో శనివారం జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు

# ఏటూర్‌నాగారం వార్త

## లక్నవరం చెరువు తైబంది సమావేశం

**గోవిందరావుపేట ప్రభాత వార్త.**

గోవిందరావుపేట మండలంలోని రైతు వేదికలో శనివారం రోజున లక్నవరం చెరువు తైబంది సమావేశం నిర్వహించారు.తైబంధి రొటేషన్ పద్ధతిలో గత సంవత్సరం, శ్రీరాంపతి, నర్సింహుల కాలువలకు (4150 ఎకరాలకు) నీటిని అందించటం జరిగింది. రొటేషన్ విధానాన్ని అనుసరించి, ఈ సంవత్సరం రంగాపూర్, కోట, శ్రీరాంపతి కాలువలకు (5650 ఎకరాలకు) సాగు నీటిని అందించేలా తీర్మానించడం జరిగింది.పై నిర్ణయాన్ని రైతులు సహకరించగలరు. ఈ సంవత్సరం మేడారం జాతరకు నీళ్ల కేటాయించడం జరిగింది. కావున రైతులు ఇంతకుమించి విస్తీర్ణం సాగు చేయుటకు ప్రయత్నిస్తే, ఎవరికీ నీరు సరిగ్గా అందక పంటలు నష్టపోవడం జరుగుతుంది.అందరు రైతులు సహకరించగలరు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్, తహసీల్దార్, ఏవో, ఇరిగేషన్ డిఈఈ,ఏఈలు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**ములుగు బ్యూరో ప్రభాతవార్త :**



మానవత్వం పరిమళించిన వేళ జ్వాల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలికి వణుకుతున్న వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జ్వాల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శివాలయం రోడ్డు బండారుపల్లి రోడ్డులో పలువురు వృద్ధులకు, ఏ ఆధారం లేని అభాగ్యులకు, ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యం అని స్వచ్ఛంద సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్, గౌరవ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి , సభ్యులు నరేష్,శ్రీనివాస్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట పోలుసుల ఆధ్వర్యంలో సోలార్ లైట్స్, రగ్గుల పంపిణి.

**ఎస్ ఐ. టీ వీ ఆర్ సూరి.**



**మంగపేట డిసెంబర్ 27, ప్రభాతవార్త.** రాబిన్ హుడ్ సంస్థ సహకారంతో శనివారం మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాజెక్ట్ నగర్ గొత్తికోయగూడెం లోని గొత్తికోయలకు మంగపేట ఎస్ ఐ టీ.వీ.ఆర్.సూరి ఆధ్వర్యంలో రగ్గులు, సోలార్ లైట్స్, బిస్కెట్స్, పండ్లు పంపిణీ చేశారు. ప్రాజెక్ట్ నగర్ గూడెంలో మొత్తం 22 గొత్తికోయ కుటుంబాలకు పంపిణీ చేసినట్లు మంగపేట ఎస్ ఐ. టీ.వీ.ఆర్.సూరి తెలిపారు.



# కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని

డిసెంబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :
బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ.84,09,744 విలువ గల కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పాలన దిశ పూర్తిగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు. గత పాలనలో పరిమితులకే పరిమితమైన పథకాలు, నేడు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గంలో ఎలాంటి పైరవీలు, సిఫారసులు, దళారుల వ్యవస్థకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయని స్పష్టంగా చెప్పారు. ప్రజలకు న్యాయం జరగాలనే లక్ష ్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి



లబ్ధిదారుడికి నేరుగా ప్రయోజనం అందేలా వ్యవస్థను శుద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. పేదలు, మహిళలు, మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ అజెండా అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

### లేబర్ కోడులు, విద్యుత్, వీబీ జీ రాంజీ, విత్తన చట్టాల ను వెనక్కితీసుకోవాలి



ి డిసెంబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్
:కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, 2025 విద్యుత్తు బిల్లు, విత్తన సవరణ చట్టం వీబీ జి రామ్ జీ స్కీము, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, వ్యవసాయ కార్మిక, అఖిల భారత కిసాన్ సభ హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శనివారం నక్కలగుట్ట లోని కాళోజి విగ్రహం వద్ద గంటపాటు నిరసన ధర్నా జరిగింది, అనంతరం కాళోజి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ జరిగిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ.. నాలుగు నల్ల లేబర్ కోడ్లను తీసుకువచ్చి కనీస హక్కులు లేకుండా చేస్తోందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాలు రద్దయ్యే వరకు రైతు ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలు సంయుక్తంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, రాముడు పేరుతో రాజకీయాలు చేస్తూ పేద ప్రజల నోట్లో మట్టి కొట్టే విధానాలను తీసుకొస్తున్నదనిప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, జీ రామ్ జీ స్కీమును రద్దు చేయాలని విత్తన సవరణ చట్టము, 2025 విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని,బిల్లులను వ్యతిరేకించకపోతే దేశంలో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులకు రాబోయే కాలంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రమాద కరమైన బిల్లులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని రమేష్, చుక్కయ్య పిలుపునిచ్చారు.ఈ బిల్లులకు వ్యతిరేకంగా గ్రామపంచా యతీల్లో రాష్ట్రంలో గెలిచిన మెజార్టీ కాంగ్రెస్ సర్పంచులతో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ. ఉప్పలయ్య, ఆఫీస్ బేరర్స్ బోట్ల చక్రపాణి, మెట్టు రవి, బొల్లారపు సంపత్, బి మహేష్, ఎన్ రజిత, సంగాల మొగిలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేలు రజిత, అనిఫా, ఏ రమ, శ్యామ్, మంద మల్లేశం, కారు ఉపేందర్ బాబు లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ లో తీవ్రమైన గుండె సమస్య శస్త్ర చికిత్స విజయవంతం



ప్రభాతవార్త సుబేదారి
:మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లోని వైద్యులు తీవ్రమైన గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 47 ఏళ్ల పురుష రోగికి విజయవంతంగా చికిత్స అందించారు. ఛాతీ నొప్పి మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చిన ఈ రోగికి గతంలో ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ మధుమేహం మరియు అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయి.గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ రోగి కొన్ని రోజుల క్రితమే అదే ఆసుపత్రిలో కొరోనరీ యాంజియోగ్రఫీ చేయించుకున్నారు. అయితే, లక్షణాలు మరింత తీవ్రంగా మారడంతో తిరిగి ఆసుపత్రికి వచ్చారు. తదుపరి పరీక్షల్లో అతనికి డబుల్ వెసెల్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ ఉండటంతో పాటు, ఎడమ ప్రధాన ధమనిగా పరిగణించబడే ఎల్‌ఏడీ ఆర్టరీలో 100 శాతం బ్లాకేజ్ ఉన్నట్లు గుర్తించారు. అదనంగా స్టెంట్ థ్రాంబోసిస్ కూడా ఉండటం వల్ల ఈ కేసు అత్యంత సంక్లిష్టంగా మరియు ప్రమాదకరంగా మారింది.ఈ అత్యవసర పరిస్థితిలో డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆర్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ నాయకత్వంలో రోగికి తక్షణమే ఆధునిక గుండె చికిత్స చేపట్టారు. తీవ్రమైన ప్రమాదం ఉన్నప్పటికీ, వైద్య బృందం విజయవంతంగా ప్రైమరీ యాంజియోప్లాస్టీ నిర్వహించి, ఎల్‌ఏడీ ఆర్టరీలో డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్ ను అమర్చడం ద్వారా గుండెకు రక్తప్రసరణను పునరుద్ధరించారు.చికిత్సకు రోగి మంచి స్పందన చూపించి, ఆరోగ్య పరిస్థితిలో స్పష్టమైన మెరుగుదల కనబరిచాడు. అతనికి యాంటీప్లేట్‌లెట్ థెరపీ, రక్తపోటు నియంత్రణ మందులు, స్టాటిన్లు, డయూరెటిక్స్ మరియు ఇతర సహాయక చికిత్సలు అందించారు. అంతర్గత వైద్య విభాగం మరియు నెఫ్రాలజీ నిపుణులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందం రోగి సంరక్షణను సురక్షి తంగా, సమగ్రంగా నిర్వహించింది.పూర్తి స్థిరత్వం సాధించిన అనంతరం, రోగిని డిశ్చార్జ్ చేసారు.ఈ సంఘటన అత్యంత సంక్లిష్టమైన మరియు ప్రాణాపాయ గుండె అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులు మరియు సమయోచిత నిర్ణయాల వల్ల రోగి ప్రాణాలు కాపాడబడినట్లు తెలిపారు.

## నట్టల నివారణకై ఉచిత మందుల పంపిణీ

భీమదేవరపల్లి: డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
ప్రాంతీయ పశు వైద్యశాల ఆధ్వర్యంలో గొర్రెలు మేకలు నట్టల నివారణకై ఉచిత మందులు పంపిణీ ముల్కనూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి హాజరై సర్పంచ్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ నట్టల నివారణకై ఉచితంగా మందులు పంపిణీ మేకల, గొర్రెలకు వ్యాధులు శోకకుండా నట్టల నివారణకై మందులను కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని ,ఆరోగ్యంగా ఉంటేనే కాపర్లు లాభాలు ఘటించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘుబాబు ,వెటర్నరీ అసిస్టెంట్ నాగలక్ష్మి ్మ ,నాగరాజు ు పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

## ధర్మసాగర్ గ్రామంలో ఉచిత చెత్తబుట్టల పంపిణీ




ధర్మసాగర్ డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
:పరిసరాల పరిశుభ్రత కోసం నా గ్రామం నా బాధ్యత కార్యక్రమం కింద ధర్మసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాల్గవ మరియు 14వ వార్డుల్లో ఉచిత చెత్తబుట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాల్గవ వార్డు మెంబర్ కొట్టే భానుచందర్, 14వ వార్డు మెంబర్ బొడ్డు రఘు ప్రసాద్ పాల్గొని చెత్తబుట్టలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని, చెత్తను చెత్తబుట్టల్లోనే వేయడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించవచ్చని తెలిపారు.గ్రామ పరిశుభ్రతకు తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ప్రణయ్ కొలిపాక అశోక్ బొడ్డు కౌశిక్ సందెల సునీల్ బెల్లం ప్రేమ్ 9వ వార్డు మెంబర్ కొట్టే విజయ్ చందర్ కొట్టే పూర్ణ చందర్ కొట్టే ప్రశాంత్ నక్క కన్నా నక్క శ్రీను కోలిపాక రవి రాజేశ్వరి రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గ్యారేజ్ మహేంద్ర బిక్షపతి

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 27
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది, ఐత అనిల్ గారి కుమార్తె, ఐత అన్రుత నిమోనియా వ్యాధితో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని కలిసి మనోధైర్యం చెప్పినారు. ఇట్టి కార్యక్రమంలో గ్యారేజ్ మహేంద్ర బిక్షపతి, అంబేద్కర్ వారి ఐత సుధాకర్, సామాజిక కార్యకర్త ఐత సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



,అరూరి.రమేష్‌కాజిపేట్ డిసెంబర్27(ప్రభాతవార్త)హన్మకొండ వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామానికి చెందిన శీలం.శ్రీనివాస్, సంతోష్, రాజు,తల్లి అరుణ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలోచీ కృత్రిమ కాళ్ల పంపిణీ

## 150 మందికి పైగా దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు,వీల్ చైర్లు,ట్రై సైకిళ్ల పంపిణీ

## శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

*వరంగల్ సిటి డిసెంబర్27 ప్రభాతవార్త*

వరంగల్ నగరం కొత్తవాడ లోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ప్రాంగణంలో పరికిపండ్ల నరహరి ఐఎస్ స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ ట్రస్ట్ వారి సహకారంతో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు అందించడం కేవలం ఒక సహాయం కాదు,వారి జీవితాల్లో తిరిగి నడిచే ధైర్యాన్ని, స్వావలంబన ను నింపడమే అని పేర్కొన్నారు.వరంగల్ మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద,మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని శిబిరాన్ని సందర్శించారు. లబ్ధిదారుల తో నేరుగా మాట్లాడారు.ఈ శిబిరానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకుండా రెండు రాష్ట్రాల నుండి దివ్యాంగులు హాజరయ్యారు. మొదటి రోజు సుమారు 150 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు అందచేశారు. కొంత మంది కి వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి ఐఎస్ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు దయ పై ఆధారపడే వ్యక్తులు కారు. సరైన సహాయం, అవకాశాలు అందితే వారు కూడా గౌరవంగా, స్వావలంబన తో జీవించగలరు అని అన్నారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్య,వైద్యం, ఉపాధి రంగాల్లో సేవలు అందిస్తూ,సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తి వరకు సహాయం చేరాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం అని తెలిపారు.ఈ శిబిరంలో మహావీర్ ట్రస్ట్ బాధ్యులు ఇంద్రజన్, సీఈవో రమేష్ బాబు, అడిషనల్ సీఈఓ రాజేంద్ర కుమార్,కీర్తి నాగార్జున, వరంగల్ ఇంచార్జి పరికిపండ్ల వేణు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,బిజెపి నాయకులు కుసుమ సతీష్,వన్నాల వెంకటరమణ,ఎర్రబెల్లి ప్రదీప్ రావు,చిప్ప వెంకటేశ్వర్లు నేత, గాజుల సంపత్,బొజ్జపల్లి సుభాష్,లింగమూర్తి ఎలగం చిన్న కొమురయ్య,బేతి అశోక్, దామెర రాజ్ కమల్, ముంద్రాతి వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ లు ఆడెపు స్వప్న,బస్వరాజు కుమారస్వామి,గుండేటి నరేంద్ర కుమార్,జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.








# గీసుగొండ మండలంలో ఒకే భూమిని ఇరువర్గాలు

## "నాదంటె నాది" వివాదంగా మారిన వైనం:

## నిర్మాణ పనుల వద్ద ఉద్రిక్తత: పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపు:

*గీసుగొండ ప్రభాతవార్త.*

గీసుగొండ మండలంలో ఒకే భూమిని" మాదంటే మాది " అని ఇరువర్గాలు వివాదానికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది .గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని "గొర్రెకుంట గ్రామ శివారులో సర్వేనెంబర్ 197బి/బీ/రి కు సంబంధించిన" భూమిపై కొంతకాలంగా భూతగాదా కొనసాగుతుంది.. గురువారం ఉదయం తిరుపతి రెడ్డి అను వ్యక్తి తన



అనుచరులతో కలిసి సంబంధిత భూమిలో నిర్మాణ పనులు చేపట్టగా మరో వర్గానికి చెందిన వ్యక్తులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసింది. సమాచారం అందుకున్న గీసుకొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు . సి.ఐ. ఇరువురి కి తహసిల్దార్ ఎదుట కౌన్సిలింగు ఏర్పాటు: గతంలో నమోదైన కేసులు, రెవిన్యూ నివేదికలు, కోర్టు పత్రాలను పరిశీలించిన అనంతరం సిఐ విశ్వేశ్వర్ ఇరువర్గాలను గీసుకొండ తహసిల్దార్ ఖిఎండీ రియాజుద్దీన్‌ఖి ఎదుట హాజరు పరిచి కౌన్సిలింగ్ నిర్వహించారు .2012లో దాఖలైన సివిల్ సూట్ కి సంబంధించిన అడ్వకేట్ కమిషనర్ నివేదిక , సర్వే శాఖ నివేదిక, ఆర్డిఓ రిపోర్టుల ఆధారంగా తిరుపతి రెడ్డి వర్గానికి చెందిన భూ రికార్డులు సక్రమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు .వెల్ది సాంబయ్య తదితరులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టును ఆశ్రయించి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు.చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసు , రెవెన్యూ అధికారులు ఇరువర్గాలకు స్పష్టంగా హెచ్చరించారు.

# కొత్త జివో తో జర్నలిస్టు లకు కష్టాలు

## 252 జివో ను సవరించాలని పెద్ద ఎత్తున నిరసన

## జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేసిన

## టియుడబ్ల్యూజె హెచ్ 143 నాయకులు

*వరంగల్ సిటి డిసెంబర్27 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల కోసం తీసుకువచ్చిన కొత్త జివో తో జర్నలిస్టులు కొత్త కష్టాలు పడే పరిస్థితులు ఉన్నాయని వరంగల్ లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం(హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకువరంగల్ జిల్లా అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయం ముందు నూతన అక్రిడిటేషన్ల కు సంబంధించిన జీవో 252 సవరించాలని కోరుతూ జర్నలిస్టులతో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఆర్ లెనిన్,రాష్ట్ర డెస్క్ జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ శంకేసి శంకర్రావు,రాష్ట్ర కార్యదర్శులు చిలుముల సుధాకర్,తడక రాజనారాయణ,రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,వర్దెల్లి లింగయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్ రావు, ఉమ్మడి జిల్లా నాయకులు కక్కెర్ల అనిల్, పొగాకుల అశోక్,దొంతి నవీన్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్,ప్రధాన కార్యదర్శి హర్షం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ లెనిన్,శంకేష్ శంకర్ రావు, కోరుకోప్పుల నరేందర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం జీవో నం.252ను తీసుకురావడం వలన దాదాపు10 వేల మంది రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు తమ అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.గతంలో ఉన్న జీవో నం.239 ప్రకారం జర్నలిస్టులు,కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేశారని తెలిపారు.ప్రస్తుతం జీవో నం.252 ద్వారా జర్నలిస్టు లను విడదీసి అక్రిడిటేషన్ల లో కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విధంగా మీడియం పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కూడా గణనీయమైన కోత విధించబడిందన్నారు.ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ మీడియా కార్డు పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు,అసంతృప్తి కి దారి తీస్తోందని అన్నారు.పదిహేను వేల కంటే తక్కువ సర్కులేషన్ ఉన్న చిన్న పత్రికలకు కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా డెస్క్ జర్నలిస్టులు,ఫీల్డ్ జర్నలిస్టులు అన్న తేడా లేకుండా అందరినీ మీడియా అక్రిడిటెడ్ జర్నలిస్టులు గా గుర్తించే విధంగా,జర్నలిస్టుల ఉపాధి,గౌరవం,హక్కులను పరిరక్షించేలా జీవో నం.252ను సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకె శ్రీనివాస్ కోశాధికారి రాపల్లి ఉపేందర్,తౌటి కామేష్,బండి రాజు,సోమ నరసయ్య,ఉమేందర్ గౌడ్, ఎండి ముజాహిద్,అల్లం రాజేష్ వర్మ ,కమటం వేణుగోపాల్,శ్రీనివాస్, సతీష్, మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం శివ,విజయ్,యుగేందర్,అనిల్,చందు,సంతోష్ హరినాథ్,రాజేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఊకల్ , కొనాయమాకుల గ్రామాలలో ఉపాధి హామీ పనులను సందర్శించిన "సీఈవో "జిల్లా పరిషత్ :

*గీసుగొండ డిసెంబర్ 27 ప్రభాత వార్త:*

ఈ రోజు జిల్లా పరిషత్ ది ని వీ / దీళిదీవీ ఇంచార్జ్ కొనాయిమాకుల , ఊకల్ గ్రామాలలో ఉపాధి హామీ పనులను సందర్శించారు.ప్రస్తుత సీజన్ లో చేయవల్సిన నర్సరీ లను అలాగే ప్రగతిలో గల పశువుల షెడ్డు నిర్మాణం పనులను సందర్శించారు.త్వరితగతిన ఎర్రమట్టి తెప్పించి నర్సరీలలో బ్యాగులు నింపి విత్తనాలు పెట్టాలని, అలాగే గ్రామాలలో ప్రజలకు అవసరమయ్యే నీడ, పూలు పూసే , ఔశద మొక్కలను పెంచాలని తెలిపారు.పశువుల షెడ్డు పెండింగ్ నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకొవాలని వారికీ తెలియపరిచారు.ఈ సందర్శనలో గౌరవ మండల పంచాయితీ అధికారి గారు, నిబిళీ తిశివీ, నిది, గితి ౖ అలాగే కొనాయిమాకుల సర్పంచ్ , ఊకల్ సర్పంచ్, ఉప సర్పంచులు , పంచాయితీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# ఎయిర్ పోర్ట్ భూములు అప్పగింత

## ఏఏఐ చేతికి భూములు అప్పగించిన జిల్లా అధికారులు

## ఎకరానికి రూ.1.20 కోట్ల పరిహారం చెల్లించి 253 ఎకరాలు సేకరణ

## జనవరిలో పునర్నిర్మాణ పనులకు ముందడుగు

*వరంగల్ సిటి డిసెంబర్27 ప్రభాతవార్త*

వరంగల్ మామునూరు విమానాశ్రయ పునర్నిర్మాణానికిమరో కీలక మైలురాయి పడింది.ఎయిర్పోర్ట్అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు అవసరమైభూములను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లా అధికారులు శనివారం అధికారికంగా అప్పగించారు.దీంతో దశాబ్దాలుగా వరంగల్ ప్రజలు ఎదురుచూస్తున్న మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు పూర్తిగా దారులు తెరుచుకున్నాయి.శనివారం ఏఏఐ హైదరాబాద్ జనరల్ మేనేజర్ బీవీ రావు బృందంతో కలిసి వరంగల్ కలెక్టరేట్ కు చేరుకోగా,జిల్లా కలెక్టర్డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో భూ సంబంధిత పత్రాలను అధికారులకు అందజేశారు. అన్ని అనుమతులు,భూసేకరణ పూర్తికావడంతో కొద్ది రోజుల్లో పనులు మొదలు పెట్టానుందని తెలిపారు.దీనితో విమానాల రాకపోకలు అతి త్వరలో మొదలు కాబోతున్నందున వరంగల్ ప్రజల కళా సాకారం కానుంది.మామునూరు ఎయిర్ పోర్ట్ కోసం కావాల్సిన భూములు గుంటురుపల్లి, నక్కలపల్లి, గాడి పెల్లి గ్రామాలకు చెందిన రైతులు నుండి భూ సేకరణ ప్రక్రియ సంవత్సర కాలం పాటు సాగిన ఎట్టకేలకు 253ఎకరాలను ప్రభుత్వం సేకరించింది.ఎకరానికి 1.20కోట్ల చొప్పున 253 ఎకరాలకు గాను 295 కోట్ల రూపాయలను అక్టోబర్ నెలలో పూర్తిగా నిధులు ప్రభుత్వం విడుదల చేసి రైతులకు అందచేసింది.దీనితో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా శనివారం వరంగల్ నగరానికి చేరుకొని భూముల పరిశీలన, పత్రాల సేకరణ చేయడం తో జనవరి నుండి మామునురు ఎయిర్ పోర్ట్ పనులు మొదలు కానున్నాయని ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా అధికారులతో చర్చించారు.



# పశు పెంపకం దారులు నట్టల నివారణ మందును సద్వినియోగం

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ

:పాడిపంటలతో పాటు పశు సంపద కూడా ముఖ్యమని, గొర్రెలు, మేకల పెంపకం దారులు వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు తాగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో గొర్రెల, మేకల పెంపకం ప్రధాన జీవనాధారంగా ఉన్న కుటుంబాలకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమం పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు మాంస ఉత్పత్తి, ఉపాధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందన్నారు. జిల్లా లో గొర్రెలు, మేకలు కలిపి మొత్తం 6,25160 ఉన్నాయని ఇప్పటి వరకు 70 క్యాంపులను నిర్వహించి ఇప్పటి వరకు 1543 మంది రైతులకు చెందిన 198504 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు



ని పంపిణి చేశామన్నారు. గొర్రెలు, మేకలకు సకాలంలో డివార్మింగ్ మందులు తాపించడం వలన అవి ఆరోగ్యంగా ఉంటాయని వాటిని పెంచుకునే ప్రతీ ఒక్కరు ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నట్టల మందు వల్ల పశువులకు కలిగే లాభాలు..:పశు సంపదను పెంచెందుకు జీవాలను ఆరోగ్యంగా ఉంచడానికి నట్టల మందు ఇవ్వడం వల్ల ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు పెరగడానికి సహాయపడి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. పశువులు చురుగ్గా ఉండేలా చేస్తుంది. మాంస ఉత్పత్తి పెరుగుతుంది. బరువు పెరిగిన గొర్రెలు మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయించవచ్చు. ఒక్క గొర్రె సగటున 1-1.5 కిలోల వరకు అదనపు బరువు పెరిగే అవకాశం ఉంటుంది. గొర్రెల మరణాలు తగ్గుతాయి. ముఖ్యంగా పిల్ల గొర్రెల్లో (ల్యాంబ్స్) పురుగుల వల్ల వచ్చే మరణాలు తగ్గుతాయి. రోగబాధ (మోర్బిడిటీ) తగ్గి, మందల స్థిరత్వం పెరుగుతుంది. గొల్ల కులాల ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యమైన గొర్రెలు ఎక్కువ ఉత్పాదకత కలిగి ఉండడం తో వాటిని అమ్మడం ద్వారా అధిక ఆదాయం వస్తుంది గొర్రెలు, మేకలకు పశు వైద్య నిపుణుల సలహా మేరకు సరైన మోతాదులో, క్రమం తప్పకుండా ఇవ్వడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా ముందే పశు వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలి.

# జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని జనగామ జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్143 నాయకులు జాల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్నార్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని జనగామ కలెక్టరేట్ కార్యాలయం ముందు శనివారం ఆందోళనకు దిగారు. అనంతరం ఏ ఓ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్143 నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.. ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల



అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు. కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పైఖి అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణఖి అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద



తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ టియుడబ్ల్యూజే హెచ్143 అధ్యక్షుడు జాల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్ ఆర్ అనిల్ కుమార్, చౌదర్పల్లి ఉపేందర్, తౌటి గణేష్, జంపాల శ్రీనివాస్, పన్నీరు బానుచందర్, కన్నారపు శివశంకర్, వట్టుపల్లి రేవంత్, చుంచు శ్రీకాంత్, బండి శ్రీనివాస్, మంగ శంకర్, కూచన సుప్రీమ్, సివిఆర్ రవీందర్, సలీం, ఎండి ఇజాజ్, రాజు, గౌతమ్ భాస్కర్, అంబటి బాలరాజు, నీల నరేష్, రంజిత్, సాయి, గణేష్ వేణు మాధవ్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు కు జనగామ ముస్తాబు.

జనగామ టౌన్, ప్రభాతవార్త :

ఈ నెల 28, 29 తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ "విద్యా సదస్సు ,విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. రెండు రోజుల సమావేశాలు జరుగుతున్న మాంగళ్య ఫంక్షన్ హాల్లో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగ దశ దిశను మార్చే సమావేశాలు గా ఇవి నిలుస్తాయన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విద్యారంగంలో అనుసరిస్తున్న పెడధోరణులను నిరసిస్తూ యూటీఎఫ్ సమరశీల పోరాటాలు నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. నేడు ఉదయం 9.30గంటలకు జనగామ జిల్లా కేంద్రం లోని నెహ్రూ పార్క్ నుండి ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ఉంటుందని, ఈ ర్యాలీ సమావేశాలు జరిగే మాంగళ్య ఫంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందని,




అనంతరం సభ ప్రారంభం అవుతుందన్నారు. ఈ ప్రారంభ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. గౌరవ అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యా సదస్సులలో డాక్టర్ కే నాగేశ్వర్, మాడభూషి శ్రీధర్ వివిధ అంశాలపై కీలకోపన్యాసాలు చేస్తారని అన్నారు. రెండో రోజు సోమవారం ప్రతినిధుల సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల నుండి సంఘ ప్రతినిధులు పాల్గొంటారని ఆయన వివరించారు. సమావేశంలో రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కమిటీ సభ్యులు ఆకుల శ్రీనివాస్ రావు, జిల్లా అధ్యక్షుడు పెద్చెట్టి చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, బానోత్ వసంత నాయక్, మాడిశెట్టి కృష్ణమూర్తి, కందుల శ్రీనివాస్, సభల ఆహ్వాన సంఘ గౌరవ అధ్యక్షుడు తాడూరి శ్రీనివాస్, కార్యదర్శి గూడెల్లి కృష్ణ, ముడిదే రాము, కోరుకొప్పుల రాజు, గుండె కనకయ్య, ఖాదర్ శరీఫ్ పాల్గొన్నారు.

## జనగామ వార్త



# నాణ్యమైన భోజనం అందించాలి..

నర్మెట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



విద్యార్థులకు ఉన్నతమైన విద్య నాణ్యమైన భోజనం అందించాలని నర్మెట నూతన సర్పంచి గోపగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. స్థానిక మోడల్ స్కూల్ శనివారం సందర్శించిన ఆయన టాయిలెట్స్ ను, విద్యార్థుల వసతి గృహాన్ని, మధ్యాహ్న భోజనాన్ని, తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ పుష్పకుమారి ని అధ్యాపకులను వసతులపై విషయాలను అడిగి తెలుసుకున్నారు. తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సర్పంచిని సన్మానించారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి కళ్యాణ మురళి, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, కోలే పాక యాదగిరి, కందకట్ల ఉపేందర్, రాకేష్, గడ్డం మహేష్, నరేష్, సురేష్ పలువురు నాయకులు ఉన్నారు.

# విద్యార్థినికి సాహిత్య అకాడమీ బహుమతి.

.నర్మెట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆయా పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కథా రచన పోటీలలో అభినిషా ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని అభినిష ప్రత్యేక బహుమతిని గెలుచుకుంది. కాగా, హైదరాబాదులోని రవీంద్ర భారతిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సాహితీవేత్తల చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ బహుమతులు సాహిత్య అవార్డుతో సమానమని, ఇలాంటి బాలసాహిత్య సృజన సమాజానికి ప్రస్తుతరణంలో ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం తొలిసారి అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని విద్యార్థులను, తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, మట్టిలోని మాణిక్యాలని వెలికి తీయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ రూరల్ ఎంప్లాయ్మెంట్ అదనపు కమిషనర్ పి. రవీందర్, అకాడమీ కార్యదర్శి బాలా చారి, పలువురు సాహితీవేత్తలు, ఉపాధ్యాయురాలు త్రిపురారి పద్మా తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

బచ్చన్నపేట, డిసెంబర్27 ప్రభాతవార్త



:గోపాల్ నగర్ ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గొపాల్ నగర్ సర్పంచ్ పెరబోయిన కళ్యాణి వరుంశరాములు అన్నారు. గోపాల్ నగర్లో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశరాములు, ఉపసర్పంచ్ చింతల కర్ణాకర్, గోపాల్ నగర్ లో నీళ్ల సమస్య గత కొన్ని రోజుల నుండి ఉండడం వలన నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆలేరు రోడ్డులో ఉన్న బోరులో కొత్త పైపులు అండ్ కొత్త మోటర్ బిగించారు. కావున గోపాల్ నగర్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అని మాట ఇచ్చిన సర్పంచ్ కళ్యాణి పరుశరాములు ఎల్లవేళలా గోపాల్ నగర్ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల కర్ణాకర్ గారు అండ్ మాజీ వార్డ్ మెంబర్ బొమ్మ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పదేవాలయంలో 25వ మండల పూజ ముగింపు మహోత్సవం

**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో 25వ రజోత్సవాల వేడుకలలో మండల పూజ చివరి రోజు ఆలయ చైర్మన్ కమిటీ బృందం వారు గర్భగుడి నుండి ప్రధాన అర్చకుల చేతుల మీదుగా పూర్ణాహుతి హోమ గుండా పూజ ద్రవ్యా ఫలాలు శిరస్సుపై స్వీకరించి ఆలయ చుట్టు ప్రదక్షిణలు చేయగా ఆగ్నేయ దిశలో హోమగుండ ప్రదేశానికి చేరుకొని పూజలో నిమగ్నమై జ్యోతులు వెలిగిస్తూ హోమగుండంలో పూర్ణాహుతి ద్రవ్యాలు అగ్నిదేవునికి సమర్పించగా ముగింపు 25వ మండల పూజ మహా అన్న ప్రసాద



వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, స్థల దాతలు అన్నదాతలు మాదారపు చంద్రశేఖరం, దేవునూరి అంజయ్య, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్, ఇరుకుల్లా వీరలింగం, దుబ్బా రమేష్, పబ్బ రమేష్, దోమ కుంట్ల సదనందం, తక్కలపల్లి చలపతిరావు, యుగంధర్, శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, వదినేపల్లి శ్రీనివాస్, ఇరుకు కోటేశ్వరరావు, కోమండ్ల భూపాల్ రావు, దొడ్డ వేణు, మల్యాల రాజు, ప్రవీణ్, పబ్బా శ్రీనివాస్, అనంతుల రామనారాయణ, ప్రతాపని శ్రీకాంత్, సంతోష్, మదనపల్లి సత్యనారాయణ, మాలే రాజేష్, బండారుపల్లి చెంచారావు, ఇరుకుల్లా శ్రీనివాస్, చక్రం కృష్ణమూర్తి, మాదాపూర్ రవీందర్, బాదం అనిల్, శ్రీరాముల శంకరయ్య, పుల్లూరి కపిల్, స్వామి గౌడ్, కే భరత్, కార్తీక్, క్రాంతి, శ్రీరామ్ కిరణ్, ఆకుల ప్రభాకర్, అర్చకులు గురుస్వాములు ఆలయ కమిటీ బృందం ఆలయ గుమస్తా దేశి రాము బృందం మాలదర స్వాములు మహిళలు ఇతర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.




## పలు గ్రామాల్లో నట్టల నివారణ మందు పంపిణీ



**చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన గొర్రెలు మేకలకు ముందస్తుగా వ్యాధులను అరికట్టేందుకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. కాగా మండలంలోని అమీనాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దార రంజిత్, ఉప సర్పంచ్ బండి హరీష్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ హరీష్ రెడ్డి, అసిస్టెంట్ కృష్ణవేణి, మాజీ సర్పంచులు సిద్ధన మల్లేశం, బండి బాలరాజు, మల్లికార్జున, గొర్రెల మేకల పెంపక దారుల సంఘ అధ్యక్షుడు కడారిబీరయ్య, 10వార్డ్ మెంబర్ మురహరిశంకర్ పాల్గొన్నారు.

### -బోడ మాణిక్య తండాలో...

మండలంలోని బోడ మాణిక్యం తండా గ్రామంలో ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ ప్రారంభించారుఈ సర్పంచ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజిలాల్, పంచాయతీ కార్యదర్శి రంజిత్, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు నర్సు నాయక్, బోడ మోహన్, కీమా నాయక్, శ్రీను, బాలు, భాస్కర్, ఈర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలి

**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉదృతం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రలోభాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట పార్టీ ఆఫీసు ఆవరణలో జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమోళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి విదేశీ పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు అనుకూలంగా విధానాలను రూపొంది దేశీయ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని ఈ క్రమంలో కార్మికుల రైతుల ప్రజల హక్కులను



హరించే విధంగా గతంలో ఉన్న చట్టాలను కాలరాస్తూ నియంతృత్వ విధానాలను రూపొందిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి కొత్త చట్టాన్ని తెచ్చింది అన్నారు. ఉగ్రవాదం మతోన్మాదం పేరుతో ప్రజలను భయాందోళనలకు గురిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఆచరణలో తుంగలో తొక్కిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజలను అనేక ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై, ఎన్నికల హామీల అమలుకై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీ శాఖలను నిరంతరం కదలికలో ఉంచాలని కోరారు. రాజకీయ విలువలను కాపాడేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, కుసుంబా బాబురావు, వంగల రాగసుధ, నాగేల్లి కొమురయ్య, మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, దామ సాంబయ్య, మాలోత్ ప్రత్యూష, ఎగ్గని మల్లికార్జున్, అప్పనపురి నరసయ్య, మాలి ప్రభాకర్, గణిపాక ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు పెద్ది పరామర్శ



**చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని బాపునగర్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లం స్వరూపను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. మాజీ సర్పంచ్ భర్త రమేష్ శనివారం అకస్మాత్తుగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని జరిగిన ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. మృత దేహం పై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమేష్ అకాల మృతి తీరని లోటని పేర్కొంటూ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణవేణి రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన పెంచుకోవాలి

**చెన్నారావుపేట, , ప్రభాతవార్త**

విద్యాసంస్థల చైర్మన్ గోపాల్ రెడ్డి పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థ పై వ్యవస్థ అవగాహన పెంచుకోవాలని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు. స్థానిక సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో శనివారం విద్యార్థులచే ఓటు హక్కు వినియోగంపై మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా విద్యార్థులు ఎన్నికల బరిలో నుంచి ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం విద్యార్థులు




ఉపాధ్యాయుల సైతం ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామస్థాయిలో జరిగే ఎన్నికల తీరును విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోలింగ్ ఎన్నికల విధానాన్ని సామాజిక మాధ్యమాల్లో చూసే కంటే ప్రత్యక్షంగా చేపడితే ఎంతో అనుభవం ఉంటుందన్నారు. ఈ విధానం పౌర చైతన్యాన్ని పెంచుతుందన్నారు. సమాజంలో బాధ్యతలు విధులు ఎలా నిర్వహించాలో తెలుసుకోవచ్చన్నారు. అలాగే ప్రజల యొక్క మనోభావాలను గుర్తించి చైతన్యవంతం చేయడం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందులో ప్రిన్సిపాల్ అండం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఘనంగా కుంకుమార్చనలు

**నెక్కొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆలయంలో కొలువుదీరిన ఉత్సవమూర్తులకు కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీ గోదాదేవి సహిత మహాకాళి, మహాలక్ష్మి ,మహా సరస్వతి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు మహిళా భక్తులు కుంకుమార్చన చేశారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర సేవా సమితి ప్రతినిధులు డింగరి శేష పవన్ కుమారాచార్యులు, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి, మహిళా ప్రతినిధులు గన్ను పద్మలత,గన్ను రజనీ, దొడ్డ కవిత , నంగునూరి శైలజ, సంగీత సుధ, ముడిదేని శ్రీలత, బొల్లం రాధిక, గుమ్మడవెల్లి స్వరూప, తవిడిశెట్టి సంధ్య ,విజయ ,కీర్తన శ్రీలక్ష్మి,చంద్రకళ ,మేఘ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములా మజాకా

### -తాయతులు కడతామంటూ ప్రజలను మోసం చేస్తున్న వైనం

**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

భక్తిశ్రద్ధలతో మాల వేసి పూజలు నిర్వహించాల్సిన కొందరు అయ్యప్ప భక్తులు తాయత్తులు కట్టి నయం చేస్తామంటూ ప్రజలను మోసం చేస్తున్న సంఘటన పట్టణంలోని మార్కండే3య నగర్ లో సోమవారం చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన కొంతమంది యువకులు అయ్యప్ప మాల ధారణలో నర్సంపేట పట్టణానికి వచ్చి కాలనీలు తిరుగుతూ తాయత్తుల కట్టి నయం చేస్తామంటూ వృద్ధులను మోసం చేసి బంగారం కాజేసే యత్నంలో అడ్డంగా దొరికిపోయి పోలీస్ స్టేషన్లో బందీలుగా తరలారు. మార్కండేయ నగర్ లో ఇంటింటికి తిరిగి వృద్ధులను పలకరిస్తూ మీ ఆరోగ్యం మంచిగుందా, కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయి అంటూ మాటల్లో దించి మేము మీ కుటుంబాన్ని మీ ఆరోగ్యాన్ని నయం చేస్తామంటూ అందుకోసం మా దగ్గర చెట్ల మందులు ఉన్నాయంటూ నమ్మబలికారు. కొంతమంది వృద్ధుల దగ్గర డబ్బులు సైతం తీసుకొని మాటల్లో పడేసి మెడలో ఉన్న బంగారం గొలుసులను దొంగలించే ప్రయత్నం చేశారు.



వీరిని గమనించిన కాలనీవాసులు నల్లని బట్టల్లో ఉండి హనుమాన్ మాల వేసామని చెబుతూ పొంతనలేని మాటలు చెప్పడంతో అనుమానం వచ్చి వీరిని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వీరి వద్ద నుంచి లాక్కున్న పలు రకాల తాయత్తులను పోలీసులకు అప్పగించారు.

## మేడారం జాతరకు ముందస్తు బస్ సర్వీసులు

భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



మేడారం మహా జాతరకు జయశంకర్ భూపాలపల్లి నుండి భక్తుల సౌకర్యం కోసం ముందస్తుగా బస్ సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ ఇందు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రెస్ రిపోర్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి, జిల్లా ప్రజలకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త తెలియజేయడం జరిగింది. భూపాలపల్లి డిపో నుండి మేడారం మహాజాతరకు ముందుగానే ప్రత్యేక బస్సుల ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ బస్సులు భూపాలపల్లి నుండి చెల్పూర్, ఘనపూర్, ములుగు, గోవిందరావుపేట, పస్రా, తాడ్వాయి మీదుగా మేడారం వరకు ప్రయాణిస్తాయని తెలిపారు. భూపాలపల్లి నుండి మేడారం బస్సు టైమింగ్స్: 08:00, 09:00, 16:10, 17:10 గంటలకు, మేడారం నుండి భూపాలపల్లి బస్సు టైమింగ్స్: 10:40, 11:40, 18:45, 19:45 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులపై మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి అవసరమైతే అదనపు ట్రిప్పులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని జిల్లా ప్రజలు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఎ. ఇందు కోరారు.

## ఏజెంట్ ను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్గా పదోన్నతి పొంది నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టినటువంటి మునుకుంట్ల తిరుపతిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మధు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏజెంట్ తిరుపతి మాట్లాడుతూ కేటీకే వన్ గ్రూపులో ఉన్నటువంటి గనులలో రక్షణాధికారిగా మరియు ఎస్ఓఎమ్ గా విధులు నిర్వహించిన అనుభవం ఉన్నందున ఈ యొక్క గ్రూపు లో గల గనులలో రక్షణతో కూడినటువంటి ఉత్పత్తి లక్ష్యసాధనలో ముందుకు తీసుకెళ్తానని చెప్పడం జరిగినది. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో బ్రాంచ్ కార్య దర్శులు బి నరేందర్, కిషన్ నాయక్, సర్వోత్తమ్ రెడ్డి, రమణారెడ్డి, మహేందర్ పటేల్, సుధాకర్, శివారెడ్డి, సుమన్, మనోహర్, రాజశేఖర్, బొల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఘనంగా హరేకృష్ణ రథోత్సవం

**భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలయ ధర్మకర్తలు గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డి రథానికి జెండా ఊపి రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరేకృష్ణ మూమెంట్ ద్వారా యువతలో భక్తి, ఆధ్యాత్మిక విలువలు పెంపొందుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ సునీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు, ఆలయ పరిసరాలు ఆ శ్రీవారి నామస్మరణతో, హరేకృష్ణ కీర్తనలతో మార్మోగాయి.



## సింగరేణి కార్మికులకు అన్యాయం చేసిన గుర్తింపు సంఘాలు

భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



రెండు సంవత్సరాల పాటు సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా కొన సాగుతున్న ఐ ఎన్ టి యు సి, ఏఐటీయూసీ కార్మికులను మోసం చేయడం జరిగిందని ఏఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ ఆరోపించారు. శనివారం భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జరిగిన సింగరేణి గుర్తింపు ప్రాతినిధ్య సంఘ ఎన్నికల్లో రెండు సంఘాలు కార్మికులకు అనేక వాగ్దానాలు చేసి ఇప్పటివరకు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడం కోసం ప్రభుత్వాన్ని ఒప్పించి అమలు చేస్తామని అదేవిధంగా ఆదాయపు పన్ను రద్దు చేపిస్తామని వాగ్దానాలు చేసిన సంఘాలు నేటి వరకు ఎందుకు అమలు చేయలేదన్నారు. అంతే కాకుండా మారుపేరుల సమస్యను పరిష్కరిస్తామని సమావేశాల్లో ప్రకటించిన ఆ సంఘాలు రెండేళ్ల కాలంలో ఎందుకు అమలు చేయకపోయారని ప్రశ్నించారు. సింగరేణిలో రోజురోజుకు రాజకీయ జోక్యం పెరిగిందని ఆయా సంఘాలు కార్మిక సమస్యలను పట్టించుకోకుండా కేవలం పైరవీలకే పరిమితమయ్యారని చంద్రగిరి శంకర్ అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి రెండేళ్ల వరకు పూర్తయినందున సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## బయ్యాన మహేందర్ కు ఘన సన్మానం

భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఆత్మీయత సేవా సొసైటీ నిర్వాహకులు బయ్యన మహేందర్ ను శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మనం ఫౌండేషన్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మనం ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ చక్రవర్తి డైరెక్టర్ రేలంగి నరసింహారావు చేతుల మీదుగా ఆత్మీయత సేవా సొసైటీ ఫౌండర్ అధ్యక్షులు బయ్యన మహేందర్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ కు సన్మానం

భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యవర్గం ఏర్పాటు కోసం చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ను కురుమ సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. భూపాల పల్లి జిల్లా కేంద్రం లోని శ్రీ బీరప్ప గుడి ఆవరణం లో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిసిసి పరిశీలకుడు, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యం రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్ కురుమ ను మరియు పీసీసీ సభ్యులు గజేంద్ర , డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్ లను జిల్లా కురుమ సంఘం పెద్దలు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం భూపాలపల్లి పట్టణ కుల పెద్ద కోరే కుమార్, కేవైసియస్ జిల్లా మాజీ అధ్యక్షులు నీల రమేష్ పట్టణ ఉపాధ్యక్షులు కోరే రాంబాబు, పట్టణ సహాయ కార్యదర్శి సప్ప కృష్ణమూర్తి, సలహాదారులు గుంటి గట్టయ్య, బుర్ర కుమారస్వామి, కమిటి సభ్యులు దయ్యాల శంకర్, సాయిల రాజశేఖర్ ఎగ్గడి రత్నాకర్, గోపు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాల్సిందే..

కలెక్టరేట్ ముట్టడి లో టియుడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు.



**భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు మంతెన సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 239 జీవో ఆధారంగా అర్హులైన జర్నలిస్టులు అందరికీ న్యాయబద్ధంగా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం 252 జీవో తీసుకువచ్చి అర్హులైన వారికి అన్యాయం చేయాలని చూస్తుందని ఆరోపించారు. ఈ జీవో మూలంగా డెస్క్ జర్నలిస్టులకు, నియోజకవర్గ జర్నలిస్టులకు అలాగే ఒక్కో పత్రికకు జనాభా ఆధారంగా ఆయా మండలాలకు ఇవ్వాల్సిన అక్రిడేషన్ కార్డుల మంజూరులో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కాగా వెంటనే 252 జీవో ను సవరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులు చేతబూని కలెక్టరేట్ గేటు ముందు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవో మురళికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబాల సంపత్, శేఖర్ నాని, బండ మోహన్, తిక్క ప్రవీణ్, వనం విజయ్ ,రడపాక రమేష్,జగన్, రాజశేఖర్, దేవేందర్, మహేందర్, నరేందర్, మధు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి:

మొగుళ్లపల్లి, డిసెంబర్26, ప్రభాత వార్త:



నూతన సంవత్సర వేడుకలను శాంతి యుతంగా జరుపు కోవాలని ఎస్సై బోరు గల అశోక్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31న అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు, మరియు అర్ధరాత్రి రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. కుటుంబ సభ్యులతో ఇంట్లోనే వేడుకలను జరుపుకోవాలని,ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇబ్బంది పడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు.

**టేకుమట్ల డిసెంబర్ 27 ప్రభాత వార్త**చాలీచాలని వేతనాలతో మధ్యాహ్నం భోజన కార్మికులు ఇబ్బంది పడుతున్నారని. సిపిఐ ఎంఎల్ పార్టీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు టేకుమట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో, జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో వంట చేస్తున్న కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. గత రెండు నెలలుగా వంట చేసిన బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే గౌరవ వేతనం 3000 నుండి 15000 వరకు ఇవ్వాలి, తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలి. పెరిగిన ధరలకు అనుకూలంగా పిల్లలకు మిస్ చార్జీలు పెంచివ్వాలి. కట్టెల పొయ్యితో వంట చేస్తున్న కార్మికులకు వెంటనే గ్యాస్ పోయిలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# మానుకోట సమగ్రాభివృద్దే నా లక్ష్యం

## -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్27,(ప్రభాతవార్త): మహబూబాబాద్ నియోజకవర్గ సమగ్రాభివృద్దే నా ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు బిసి కాలనీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెండేళ్ల ప్రజాపాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పాల్గొనగా పలువురాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో జరగని అభివృద్ధి ఈ రేండల్ల ప్రజాపాలనలో జరిగిందన్నారు. ప్రజా దీవెనలతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. ఈ రేండేళ్లలో వెయ్యికోట్ల నిధులు తేవడమే కాకుండా మరో వెయ్యికోట్లు ప్రతిపాదనలో ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి, యువత ఉపాధి కోసం మెగా రైల్వే మెయింటనెన్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 908కోట్ల ప్రాజెక్టుకు 409ఎకరాల ప్రభుత్వ భూమిని సమకూర్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శంతన్ రామరాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు 9వ వార్డుకు చెందిన వివిధ రంగాల్లో పనిచేసిన వారికి శాలువా, బోకేతో ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం జరిగింది. అనంతరం పార్టీ శ్రేణులు మురళినాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మురళి, నాసర్, సురేష్‌నాయుడు, నారాయణ, వీరు, తోట శ్రీను, ఉమాశంకర్, రేనుకరాజు, కర్నావత్ వెంకన్న, శ్యామల్ రావు, అరుణ్ కుమార్, చంద్రశేఖర్, వీరయ్య, సుధాకర్, లక్ష్మణ్, అమృత, విజయలక్ష్మి, పద్మ, లక్ష్మి, మురళి, బాలరాజు, సత్యం, నాగరాజు, ఉస్మాన్, కృష్ణ, అనిల్, రామరాజు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## నేడు కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్27,(ప్రభాతవార్త): నేడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని నర్సంపేట బైపాస్ నందు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపి బలరాంనాయక్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమామురళి నాయక్, మాజీ అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డిలు పాల్గొననున్నట్లు తెలిపారు. మున్సిపాలిటి పరిధిలోని 36వార్డుల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బయ్యారంలో మీసేవా, ఈసేవ సర్వర్లు మొరాయింపు

### -వినియోగదారుల ఇక్కట్లు..

### -చూసి చూడనట్లున్న అధికారులు

బయ్యారం, డిసెంబర్27,(ప్రభాతవార్త):




మండలంలో జనన, మరణ, ఆదాయ, కుల ఇతర ధృవీకరణ పత్రాల కోసం స్థానిక ప్రజలు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్లు పొందేందుకు స్థానికులు మీసేవ, ఈసేవ సెంటర్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి రాగా సర్వర్లు మొరాయిస్తున్నట్లు తెలిపారు. నిత్యం విద్యార్థులు, రైతులు తమ అవసరాలకు సర్టిఫికెట్ల కోసం మీసేవ సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు. ఈ సర్వర్ సమస్య నెలలు కావోస్తున్నా అధికారులు, ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మండలంలో కోడి వీరమ్మ గత మూడు నెలల క్రితం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో మృతిచెందగా మున్సిపాలిటి పరిధిలోని మీసేవలో ధరఖాస్తు చేసుకోగా సర్వర్ మొరాయించి మరణ ధృవీకరణ పత్రం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. బయ్యారం మండలకేంద్రంలో జనన ధృవీకరణ పత్రం కోసం తిరుల అఖిల్‌రెడ్డి తన కుమార్తె జనన ధృవీకరణ పత్రం కోసం ధరఖాస్తు చేసుకోగా పలుమార్లు సెంటర్‌కు వెళ్లినా సర్వర్ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. ఇలా మండలంలో అనేక మంది సరిఫికెట్ల జారీకోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిపెట్టి మీసేవ, ఈసేవ సర్వర్లను పునరుద్దరించి ప్రజలకు మెరుగైన సేవలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాంబాబు మరణం బాధాకరం

గార్ల, డిసెంబర్27,(ప్రభాతవార్త): మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ అంగడాల రాంబాబు అమరత్వం బాధాకరం అని వారి బాటలో సిపిఎం నాయకులు, యువత పయనించాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి నాయకులు చెదు సత్యనారాయణ, జై సీతారామయ్యలు అన్నారు. శనివారం అనారోగ్యంతో మరణించిన రాంబాబు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, గోవింద్, వీరభద్రం, పెంటయ్య, శ్రీనివాస్, ఎర్రగడ్డ కొండలరావు, ఎన్.కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.



## జీవాలకు నట్టల మందు ఇప్పించాలి

గార్ల, డిసెంబర్27,(ప్రభాతవార్త):



మేకల, గొర్రెలలో నట్టల నివారణకు మందులు ఇప్పించాలని మండలంలోని ముల్కనూరు సర్పంచ్ సిద్దబోయిన వెంకట్రావు, పెద్దకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రాంసింగ్‌నాయక్, చిన్నకిష్టాపురం సర్పంచ్ గుగులోతు భద్రునాయక్‌లు అన్నారు. జీవాలలో నట్టల నివారణకు పశువైద్యశాఖ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ముల్కనూర్ రెవెన్యూ పరిధిలో ముల్కనూర్, పెద్దకిష్టాపురం, చిన్నకిష్టాపురం గ్రామాల్లో జరిపిన సామూహిక గొర్రెల, మేకల నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవాలకు నట్టల నివారణ మందులను ఇప్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, సిబ్బంది శేఖర్, సరిత, చందులాల్, సంజీవ్, లక్ష్మణ్, ఉపసర్పంచ్‌లు కోటేశ్వరరావు, శివ, రైతులు పాల్గొన్నారు.

## మేజర్ గ్రామపంచాయతీలో వీదిలైట్ల ఏర్పాటు

గార్ల, డిసెంబర్27,(ప్రభాతవార్త):



గార్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 14 వార్డులలో వీది లైట్లు ఏర్పాటుకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతి రాంనాయక్ శ్రీకారం చుట్టి ఆయా వార్డుల సభ్యులతో కలసి ఏర్పాటును ప్రారంభించారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుటకు పంచాయతీ సిబ్బందితో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణగౌడ్, కార్యదర్శి రమేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు రవి, రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది సైజద్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు, ఎంపిడిఓలను కలసిన జగ్గుతండా సర్పంచ్,ఉపసర్పంచ్

బయ్యారం, డిసెంబర్27,(ప్రభాతవార్త):



బయ్యారం మండలం జగ్గుతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, పాలక మండలి సభ్యులు శనివారం బయ్యారం తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ దీపికను వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులతో కలసి తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ దీపికకు పుష్పగుచ్చాన్ని అందించి ముందుగా క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు, ఎంపిడిఓ కొత్తగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం కార్యాలయంలో సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణ, తమ్మిశెట్టి రాందాస్, క్రాంతి, నాగరాజు, వార్డు సభ్యులు సావిత్రి, యాకేష్, పావని, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నరేష్

బయ్యారం, డిసెంబర్27,(ప్రభాతవార్త):



బయ్యారం మండలం బండ్లకుంట గ్రామానికి చెందిన బాదావత్ నరేష్ కాంగ్రెస్ పార్టీని విడిచి బిఆర్ఎస్‌లో చేరారు. శనివారం మహబూబాబాద్‌కు కేటీఆర్ వచ్చిన సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు కవిత, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్, మాజీ జెడ్పిచైర్ పర్సన్ అంగోతు బిందు, బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరగా కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

ఇనుగుర్తి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త

మండలం లోని చిన్న నాగారంలోఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు ఆగ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, ఉపసర్పంచి తుమ్మన పల్లి సతీష్ చారి వార్డు సభ్యులు కాంగ్రెస్



నాయకులతో కలిసి కల్యాణ లక్ష్మి లబ్ధిదారు పంజాల కవిత దేవరాజు గౌడ్ కు శనివారం చెక్కు అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నేత బైరు అశోక్ గౌడ్,కొయ్యడి యాకాంతం,బైరు శ్రీనివాస్ దాసరి ప్రకాష్,వార్డు సభ్యులు బైరు వెంకన్న గౌడ్,మునిగంటి సరిత రాజు చారి,ముత్యాల సోమక్క,నిడిగంటి చంద్రమోళి,చెడుపాక అలివేలు వెంకన్న నాయకులు గుండాల ధర్మయ్య, నిడిగంటి బిక్షపతి,చెడుపాక దర్గయ్య, నాయిని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

నెల్లికుదురు,డిసెంబర్ 27,(ప్రభాతవా

మండలంలోని దుర్గాభవాని తండా శివారు పీక్య తండ కనకదుర్గ ఆలయ కమిటీని తండా వాసుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పలువురు



తండావాసులు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.... కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ గా గుగులోతు జగన్, చైర్మన్ గా ఇస్లావత్ దేవేందర్ ను ఎన్నిక ఎన్నిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోతు భారతి దేవేందర్ మరియు రాములు,ఇస్లావత్ బాసు,బాలాజీ,సురేష్,చంద్రు,శంకర్,రవి,నరేష్ భూక్యా జగన,భీమ్లా, నిమ్మ,పుల్లయ్య,వీరన్న,సర్వన్,జబ్బార్,శ్రీను,మైబూ,గుగులోతు వెంకన్న, బిచ్య, భీమ్లా,మంగీలాల్,కీమ్ల,రామచంద్రు,రమేష్,ఉపేందర్,రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుతోనే మేకలు, గొర్రెల సంపూర్ణ ఆరోగ్యం

## చీన్యా తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్

ఇనుగుర్తి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):



గొర్రెలు, మేకలు ఆరోగ్యానికి నట్టల నివారణ మందు అత్యంత అవసరమని ఇనుగుర్తి మండలం చీన్యా తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న నట్టల మందును శనివారం గ్రామంలో గొర్రెలు, మేకలకు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడతాయని, తద్వారా వాటి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, చీన్యా తండా గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల సంక్షేమం

## ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

## ఇనుగుర్తి మండలానికి చెందిన 52 మందికి చెక్కుల పంపిణీ

ఇనుగుర్తి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):

నిరుపేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, అన్ని వర్గాలకు ప్రజా పాలన ద్వారా ప్రయోజనం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి



పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం నాడు మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇనుగుర్తి మండలానికి చెందిన 52 మంది అబ్దిదారులకి కళ్యాణలక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ పార్టీ నేతల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, ఇనుగుర్తి వార్డ్ సభ్యులు నద్దునూరి ప్రశాంత్, లక్ష్మీపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, చీన్య తండా పార్టీ అధ్యక్షులు జాటోత్ కిషన్, రాంజీ, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

# సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ కు ఘన సన్మానం

ఇనుగుర్తి, డిసెంబర్ 27, (ప్రభాత వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిచిన తమ్మడపల్లి కుమార్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం



నాయక్, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఇతర ప్రభుత్వ పెద్దలు, నాయకులు ఘనంగా సన్మానించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో భాగంగా మేజర్ గ్రామ పంచాయితీయైన ఇనుగుర్తి సర్పంచ్ గా గెలిచిన కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మురళీనాయక్ మంత్రికి పరిచయం చేసారు. మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, ఇనుగుర్తి మండల అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరయ్యేలా చూస్తానని, గ్రామ సమస్యలను సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని, గెలిపించిన ప్రజల నమ్మకం వమ్ము చేయకుండా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, ఇనుగుర్తి మండల, గ్రామ నాయకులకు సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

# యూత్ కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

ఇనుగుర్తి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులను శనివారం నాడు మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూనే ఇనుగుర్తి 6వ వార్డు సభ్యునిగా ఎన్నికైన నద్దునూరి ప్రశాంత్ యాదవ్ ను జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొట్టం రాము, అసెంబ్లీ అధ్యక్షులు గార్లపాటి సాయి, కేసముద్రం మండల అధ్యక్షుడు మహేందర్ లు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో కీలకంగా ముందుకుపోవాలని, యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు ప్రశాంత్ ఇనుగుర్తి గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# తొర్రూరు వార్త

# మంత్రి తుమ్మలను కలిసిన సర్పంచ్‌లు

దమ్మపేట, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):

దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం పలువురు సర్పంచ్‌లు కలిశారు. సత్తుపల్లి మండలంలోని తుంబూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన వీరబాబు, యాతలకుంట సర్పంచ్, వార్డు సభ్యులు తుమ్మలను కలవగా వారిని తుమ్మల శాలువాలతో సత్కరించారు. కొత్త సర్పంచ్‌లు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, తమ్మిన రవి, సత్తుపల్లి మండల అధ్యక్షులు శివ, వేణు, జగన్మోహనరావు, సంజీవరెడ్డి తదితర కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో నిరసన ర్యాలీని విజయవం తం చేయండి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

కామేపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభు త్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను రద్దు చేయడా న్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఆదివారం మండల కేంద్రమైన కామేపల్లి లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండ ల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి శనివారం తెలిపారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్య లో పాల్గొని నిరసన ర్యాలీని విజయవం తం చేయాలని ఆయన కోరారు.అదే విధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ, ఆవిర్భావ దినోత్స వ కార్యక్రమంలో భాగం గా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల కాం గ్రెస్ నాయకులు, సర్పంచులు,ఉప సర్పం చులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబం ధ సంఘాల నాయకులు,మాజీ ప్రజాప్ర తినిధులు, యువజన కాంగ్రెస్ నాయకు లు, మహిళా నాయకులు,కార్యకర్తలు, భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని కోరారు.

# గోవింద్రాలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను ప్రారంభించిన సర్పంచ్ బానోత్ కమల

కామేపల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామం లో ఉచిత నట్టల నివారణ మందుల పం పిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య,ఉప సర్పంచ్ ఆలోత్ తారా శివ శనివారం ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. నాగులు నట్టల నివారణ కార్యక్రమం ప్రాధాన్యతను రైతులకు వివరించారు. ఈనెల 31 వరకు మండలంలో ఈ మేరకు ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.గొర్రెలు,మేకల పెంపకందా రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో రైతులు, పశు వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

*పర్వతగిరి, డిసెంబర్ 27,ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం, నారాయణపురం గ్రామంలో శనివారం పశువుల



వైద్యాధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ మూడు జంపా నాయక్, ఉప సర్పంచ్ కందికట్ల ఉమా స్కైలాబ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది జెవివో అమరావతి, గోపాల మిత్రులు భైరబోయిన లక్ష్మణ్, యుతాటికాయల ఉపేందర్, కుమార్, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్స్, గొర్రెల, మేకల యజమానులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది నిరక్ష్యం వహిస్తే చర్యలు..

### జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్.. వెల్ది ప్రాథమికఆరోగ్య కేంద్రం తనిఖీ...

*మానకొండూర్, ప్రభాతవార్త,*

వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్ సూచించారు. శనివారం మండల పరిధిలోని వెల్ది లక్షీ ్మపూర్, మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీఎంహెచ్వో రాజగోపాల్ తనిఖీ చేపట్టారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం వ్యవహరిస్తున్నారని ఇటీవల గ్రామస్తులు, సర్పంచ్ పాలకవర్గం ఆస్పత్రి ఎదుట ధర్నా చేసిన విషయం తెలిసిందే. గ్రామ సర్పంచ్ కి ఇచ్చిన హామీ మేరకు జిల్లా డిప్యూటీఎంహెచ్వో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనకి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిరక్ష ్యం వహించిన సిబ్బందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్, డాక్టర్ సాయి ప్రసాద్, ఉప్పు రవీందర్, పాదం సందీప్, వీర్ల దిలీప్, ఎడ్ల సురేందర్, రవి, సిహెచ్ఓ రాజు నాయక్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఆశ్రమపాఠశాలలు సందర్శించిన ప్రత్యేకాధికారి

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం, మట్టెవాడ గ్రామాల్లో నిర్వహిస్తున్న గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలను మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. రెండు రోజుల వరస సెలవుల తర్వాత శనివారం



పాఠశాలల పునఃప్రారంభం కారణంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కొంత తక్కువగా ఉన్నట్లు ఆయన గుర్తించారు. ఆశ్రమ పాఠశాలల వసతిగృహాలను, తరగతి గదులను పరిశీలించిన ప్రత్యేకాధికారి నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఎస్ఎస్సిలో ఈ సంవత్సరం కూడా నూరుశాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తరగతిగదుల్లో విద్యార్థులతో మాట్లాడి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కష్టపడి చదువుకోవాలని కోరారు.

## పెరిగిన అత్యాచారాలు తగ్గిన నేరాలు

### సైబర్ నేరాల్లో ముందడుగు

### మహిళలకు భరోసానిచ్చిన పోలీసింగ్

### ఖి.. తగ్గిన నేరాలు పెరిగిన రికవరీ!

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసులు ఈ ఏడు నేరని యంత్రంలో కాస్త పై చేయి సాధించారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేరాలు కూడా కొత్త పుంతలు తొక్కుతుండగా వాటికి అనుగుణంగా పోలీసులు కూడా సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నేర నియంత్రణ కోసం అదే స్థాయిలో కృషి చేస్తున్నారు. ఇరు వర్గాల రాజులు నేరస్తులకు నిరంతరం ఇస్తున్న కౌన్సిలింగ్ లతో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతున్నప్పటికీ మహిళలపై జరుగుతున్న నేరాల్లో కాస్త వెనుక పడ్డామని చెప్పుకోవచ్చు. మహిళలపై జరుగుతున్న అకృత్యాల సంఖ్య గణనీయంగా పెరగడం కొంత ఆందోళన కలిగించే విషయమే. ఏది ఏమైనప్పటికీ పోలీసులు ప్రజల భద్రత ప్రధాన ధ్యేయంగా ఈ ఏడు సమర్ధవంతంగా వెలువ నిర్వర్తించి కొత్త తరహా ప్రణాళికతో కొత్త ఏడాదిలో మరింత పై చేయి సాధించేందుకు కృషి చేస్తున్నారు. 2025 లో జరిగిన నేరాలు నియంత్రణ కు సంబంధించి వార్షిక నివేదికను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కమిషనర్ కేంద్రంలో మీడియాకు విడుదల చేశారు. కమిషనరేట్ విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం.. జిల్లాలో నేరాల రేటు గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత పెరిగింది.

**నేర గణాంకాలు: తగ్గుముఖం పట్టిన క్రైమ్ గ్రాఫ్**

2024తో పోలిస్తే 2025లో మొత్తం నేరాల సంఖ్యలో 16.84 శాతం తగ్గుదల నమోదైంది. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు 5.18 శాతం, తీవ్రమైన నేరాలు 9 శాతం మేర తగ్గడం విశేషం. అయితే గత ఏడాదితో పోలిస్తే మహిళలపై జరిగిన అత్యా చారాలు పెరిగాయి. ఆస్తి సంబంధిత నేరాల్లో కేసుల ఛేదన 10 శాతం పెరగగా, పోగొట్టుకున్న సొత్తును తిరిగి రికవరీ చేయడంలో 24 శాతం వృద్ధిని పోలీసులు సాధించారు.

**సాంకేతికతతో చెక్: సైబర్ సెల్ సత్తా**

నేటి కాలంలో సవాలుగా మారిన సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో కరీంనగర్ ఐటీ సెల్ , సైబర్ ఫోరెన్సిక్ లాబ్ అద్భుత ప్రతిభ కనబరిచాయి.

మొబైల్ రికవరీ: సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 500 మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకుని బాధితులకు అందజేశారు.

**డిజిటల్ సాక్ష్యాలు:** కొత్త చట్టాల ప్రకారం ఖిఈ సాక్ష ్యఖి యాప్ ద్వారా క్షేత్రస్థాయి నుంచే పక్కా ఆధారాలను సేకరిస్తున్నారు.

డ్రోన్ నిఘా: గంజాయి సాగు, ఇసుక అక్రమ రవాణా , బహిరంగ మద్యపానాన్ని అరికట్టడానికి అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు."భరోసా" కల్పించిన పోలీసులు

మహిళల రక్షణ కోసం ఖిషీ టీమ్స్ఖి కేవలం నిఘాకే పరిమితం కాకుండా 247 అవగాహన సదస్సులు నిర్వహించాయి. మహిళా పోలీసు సిబ్బందిని సాధికారత వైపు నడిపిస్తూ, వారికి మార్షల్ ఆర్ట్స్ (ఆత్మరక్షణ విద్య)లో శిక్షణ ఇచ్చారు. ఖిభరోసాఖి కేంద్రం ద్వారా బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వడమే కాకుండా, 11 మంది బాధితులకు ప్రభుత్వ పరిహారం అందేలా కృషి చేశారు.

**శాంతిభద్రతలు ఎన్నికల నిర్వహా**

ఈ ఏడాది జరిగిన ఎంఎల్సీ ఎన్నికలు , గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, ఎటువంటి హింసాత్మక ఘటనలు లేకుండా నిర్వహించడం పోలీసుల వ్యూహరచనకు నిదర్శనం. గతంలో మతపరమైన ఉద్రిక్తతలు ఉన్న ప్రాంతాల్లో ఖిపీస్ కమిటీఖిలు, సిసి కెమెరాల నిఘా, నిరంతర పెట్రోలింగ్ ద్వారా మత సామరస్యాన్ని కాపాడగలిగారు.

మాదక ద్రవ్యాల పట్ల ఉక్కుపాదం

ఖిడ్రగ్ ఫ్రీ కరీంనగర్ఖి లక్ష ్యంగా 158 యాంటీ డ్రగ్ కమిటీలను విద్యాసంస్థల్లో ఏర్పాటు చేశారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతూ 40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, 74 మంది నిందితులను అరెస్ట్ చేశారు.

**ట్రాఫిక్ క్రమబద్ధీకర**

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఈచలాన్, స్పీడ్ గన్స్ , డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను పకడ్బందీగా అమలు చేశారు. ఈ ఏడాది 9,294 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం ద్వారా బాధ్యతారాహిత్యంగా వాహనాలు నడిపేవారికి తమదైన శైలిలో హెచ్చరించారు.


కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ 2025లో కేవలం ఖిరియాక్టివ్ఖి (నేరం జరిగాక స్పందించడం)గా కాకుండా ఖిప్రోయాక్టివ్ఖి (నేరం జరగకుండా ముందే ఆపడం)గా వ్యవహరించింది. సిబ్బంది సంక్షేమం కోసం పదోన్నతులు, రివార్డులు అందజేస్తూనే, ప్రజల కోసం 24/7 అందుబాటులో ఉంటూ కరీంనగర్ను సురక్షి త నగరంగా తీర్చి దిద్దారు. వచ్చే ఏడాది పనితీరును మరింత మెరుగుపరుచుకుంటూ సైబర్ నేరాలు నియంత్రణ మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి నేర నియంత్రణ కోసం ముందుకు వెళ్తామని సిపి గౌషాలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపి వెంట అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎస్సీ విద్యార్థులకు ప్రి మెట్రిక్ స్కాలర్షిప్

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో 5 నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న ఎస్సీ విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ పొందేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా షెడ్యూలు కులాల అధికారి కె శ్రీనివాసరావు కోరారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు గూడూరు బాలర హైస్కూల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో 5 నుండి 8వ తరగతి వరకు చదువుతున్న ఎస్సి బాలురకు సంవత్సరానికి రూ.1000, బాలికలకు 1500 చొప్పున, అదేవిధంగా 9, 10 తరగతులు చదువుతున్న డే స్కాలర్స్కు ఏటా రూ.3500, రెసిడెన్షియల్ విద్యార్థులకు రూ.7 వేలు చొప్పున ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రి మెట్రిక్ స్కాలర్షిప్కు 1 నుండి 8 వరకు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని, 8, 9 తరగతులు అభ్యసిస్తున ఎస్సీ విద్యార్థులు మాత్రం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వారు ఎవరైనా అర్హులేనని అధికారి వివరించారు. పూర్తి వివరాల కోసం జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ది శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, పాఠశాలల హెచ్ఎంలు, హెచ్డబ్ల్యుఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పదోన్నతి పై డిఎం గా వెళుతున్న సరస్వతికి ఘనంగా వీడ్కోలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

డిసెంబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎం. సరస్వతి పదోన్నతి పై మెట్ పల్లి డిపో మేనేజర్ గా వెళుతున్న సందర్భంగా వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమెను రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు. అతనితోపాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్ శాల్వా బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి సంస్థకు అందించిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేని కొనియాడారు. ఆమె తన అంకితభావంతో పనిచేసే పదోన్నతి పొందడం ఎంతో సంతోషకరమని ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భానుకిరణ్ మాట్లాడుతూ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అంకితభావంతో పనిచేసే ఎప్పటికప్పుడు రీజియన్ లోని సిబ్బంది వివరాలు, ట్రాఫిక్ వివరాలు, ఎర్నింగ్స్ వివరాలు, కే ఎం పి ఎల్ వివరాలు ఇతర అనేక అంశాలు ఎప్పటికప్పుడు తమకు అందించి సంస్థకు మంచి పేరుతో పాటు ఆదర్శవంతంగా అంకితభావంతో పనిచేశారని, వారి సేవలను మేము ఎప్పుడూ మర్చిపోమని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో అంకితభావంతో పనిచేసి మరిన్ని పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం డిపో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్, పిఓ డి. సైదులు, ఈ.ఈ. రవీంద్రనాథ్, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరంసింగ్, వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత, వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్, హనుమకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ నజియా బేగం, పిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, డిప్యూటీ ఆర్ఎం (మెకానికల్) అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) రాజేంద్రప్రసాద్, ఏవో ఆఫీస్ సూపరింటెంట్ సురేందర్, రీజినల్ స్క్వాడ్ ఇంచార్జ్ డి. బద్రు, ఆరం పిఏ రమేష్ లతోపాటు ఆర్ ఎం ఆఫీస్ సిబ్బంది, పి ఓ ఆఫీస్ సిబ్బంది ఏ ఓ ఆఫీస్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ అధినేత

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 27



రాయపర్తి మండలం జగన్నాథ్ పల్లె గ్రామంలోమాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు బద్దం రంగా రెడ్డి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి చిత్రపటానికి నివాళ్ళు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన. ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, స్థానిక నాయకులు అయిన కందుకూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గతం కంటే నేడు నేరాలు తక్కువే

**..14 కోట్లకు పైగా ప్రాపర్టీ సీజ్..**

**.కొత్తగా 45 మంది రౌడీ షీటర్స్**

**..వచ్చే సంవత్సరం లో కొత్త షీ టీమ్స్.**

**.వరంగల్ కమిషనరేట్ పరిధిలో నియంత్రణలో నేరాలు**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 27.(ప్రభాత వార్త)



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నియంత్రణలో నేరాలు వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శనివారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో వరంగల్ సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక !! 2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శాంత భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 0.53 శాతం స్వల్పంగా నేరాల పెరిగిందని గత ఏడాది 14,412 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 14,456 కేసులు నమోదు కావడం జరిగిందని. నమోదు అయిన నేరాల్లో హత్య చేసిన దోపిడి కేసులు 4,దారి దోపిడీ 3, దోపిడిలు 16 కేసులు, దొంగతనాలు 355 కేసులు నమోదు కాబాడ్డాయి. హత్యలు 36, మానభంగాలకు సంబంధించి గత ఏడాది 145 కేసులు నమోదు కాగా ప్రస్తుతం సంవత్సరంలో 132 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు, తగ్గు ముఖం పట్టగా, పోక్సో కేసులు గత ఏడాది 364 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 405 కేసులు నమోదు కాబడ్డాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.మహిళలపై నేరాలు తగ్గు ముఖం: గత ఏడాదితో పోలిస్తే 1504 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 1453 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 3.6శాతం మహిళలపై నేరాలు తగ్గు ముఖం పట్టాయని.రూ.8కోట్ల 62లక్షల విలువైన మత్తు పదార్థాలు పట్టివేత: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈఏడాదిలో 195 కేసుల్లో మొత్తం 482మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి 8.62 కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా ఇందులో 1700 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, చోరీలకు సంబంధించి ఏడాదిలో మొత్తంలో దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 గ్యాంగ్‌లకు సంబంధించి, 33కేసులకు సంబంధించి 52 మంది నిందితులను అరెస్టు కాబడ్డారని, ముఖ్యంగా సిసిఎస్ విభాగం 84 చోరీ కేసుల్లో మొత్తం 79 లక్షల రూపాయల విలువ చోరీ సొత్తును పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ కేసులకు సంబంధించి ఈ ఏడాది 1424 కేసుల్లో 430 మంది మృతి చెందగా, 1446 మంది తీవ్రంగా గాయపడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 34,282 కేసులు నమోదు కాగా ఇందులో 887 మంది డ్రైవర్లకు జైలు శిక్ష విధించడం జరిగింది. సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 630 కేసులు నమోదు చేయబడ్డాయని సిపి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6040 కేసులు పరిష్కారం కాగా ఇందులో 2573 మందికి శిక్షలు ఖరారు కాబడ్డాయి. ఇందులో ప్రధానంగా 16 మందికి జీవితఖైదు శిక్ష పడగా, మరో ముగ్గురికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడిరది. గత ఏడాది కంటే మూడు శాతం అధికంగా నేరస్తులకు శిక్షలు విధించబడ్డాయని. ప్రధానం నేరాల నియంత్రణలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల పనితీరు అభినందనీయమని ఈ విభాగం వివిధ నేరాలకు సంబంధించి మొత్తం 418 కేసుల్లో 978 మంది అరెస్టు చేయడంతో పాటు సుమారు 14.80కోట్ల రూపాయల స్వామగ్రి స్వాధీనం చేసుకున్నాట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.రాబోవు నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారం నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని సిపి తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రాజమహేంద్రనాయక్,కవిత,ఏ.ఎస్పీ చేతన్, అదనపు డిసిపి రవి, ప్రభాకర్, శ్రీనివాస్‌తో పాటు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు పాల్గొన్నారు.

## నేర రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు..**

**-జిల్లాలో విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలి...**

**-జిల్లా స్థాయి నేర సమీక్షలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నెలవారీ సమీక్షలో భాగంగా జిల్లాలో నేర నియంత్రణ, శాంతి-భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవల విషయంలో పోలీస్



అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి కేసులో నాణ్యమైన, బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగడం వల్లనే బాధితులకు న్యాయం చేకూరుతుందని, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా విచారణ పూర్తి చేయాలని, విధుల నిర్వహణలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్‌ను కఠినంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, ఇన్స్పెక్టర్లు , జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

## జెడ్‌పిహెచ్ఎస్ దేవనూరులో పోలీసుల అవగాహన కార్యక్రమం

**ధర్మసాగర్ డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**

దేవనూరు గ్రామంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో మైనర్ డ్రైవింగ్, సైబర్ క్రైమ్‌లు,100 డయల్ సేవలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలీప్, కానిస్టేబుళ్లు రాజు, రాజేష్, శరధృతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ, మైనర్ వయస్సులో వాహనాలు నడవడం ప్రమాదకరమని, ఒకవేళ ఎవరైనా మైనర్లు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు వివరించారు. అలాగే సైబర్ క్రైమ్‌ల బారిన పడకుండా సోషల్ మీడియాలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, అనవసర లింకులు, తెలియని కాల్స్‌కు స్పందించకుండా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 డయల్‌కు ఫోన్ చేసి పోలీసు సహాయం పొందవచ్చని వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో చట్టంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.

